# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉత్తరాంధ్ర
ఆదివారం 13-4-2025
పేజీలు: 14




# ఇంటర్ ఫలితాల్లో విశాఖకు 4వ స్థానం

- **మే 12 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు**
- **ఏప్రిల్ 15లోగా పరీక్షా ఫీజు చెల్లించాలి**
- **అట్టడుగు స్థానాల్లో అల్లూరి, అనకాపల్లి జిల్లాలు**

**విశాఖపట్నం, ఏప్రిల్ 12, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో విశాఖ మెరుగైన ఫలితాలను సాధించింది. శనివారం విడుదల్కెన ఫలితాలలో విశాఖ నాలుగో స్థానంలో నిలచింది. మార్చి 1 నుంచి 15 వ తేదీ వరకూ జరిగిన ఇంటర్ పరీక్షల్లో విశాఖ జిల్లాకు చెందిన దాదాపు 82679 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరంతా దాదాపు 93 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలకు హాజరయ్యారు. మొదటి సంవత్సరం 40873 మంది, రెండో సంవత్సరం 41806 మంది పరీక్షలు రాశారు. అయితే ఫలితాల్లో మొదటి సంవత్సరం విద్యార్థులు 79 పర్సంటేజ్‌తో , రెండో సంవత్సరం విద్యార్థులు 87 మంది ఉత్తీర్ణత సాధించారు. ఓవరాల్‌గా చూసుకుంటే రాష్ట్ర స్థాయిలో విశాఖ నాలుగో స్థానంలో ఉన్నట్టుగా అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే విశాఖ సమీపాన ఉన్న అల్లూరి, అనకాపల్లి జిల్లాలు మాత్రం ఫలితాలు సాధించడంలో రాష్ట్రంలోనే అట్టడుగున ఉన్నాయి. గతంతో పోల్చుకుంటే ఈ సారి విశాఖ జిల్లాలో పాస్ పర్సంటేజ్ కాస్త మెరుగ్గానే కనిపిస్తోంది. పరీక్ష తప్పిన విద్యార్థులు మే 12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు రాసుకునే వీలు కల్పించారు. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు జరుగుతాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆయా కాలేజీల్లోనే ఏప్రిల్ 15 వరకు సప్లెమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు అధికారులు ప్రకటించారు. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా.. సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరుతున్నారు.

### ఫెయిల్ అయ్యానని ఆత్మహత్య...!

విశాఖ జిల్లా తగరపువలస గ్రామం కొండపేటకు చెందిన జి.చరణ్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అవ్వడంతో మనస్తాపం చెంది బలవన్మరణానికి పాల్పడ్డాడు. శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ఇంటర్ పరీక్షలు విడుదల్కెన సంగతి తెలిసిందే. అందరు విద్యార్థుల లాగానే చరణ్ తన మార్కులను (తరువాయి 2వ పేజీలో)

# సీఎం చంద్రబాబుకు వీడ్కోలు పలికిన ఎంపీ రమేష్



**(అనకాపల్లి, ప్రత్యేక ప్రతినిధి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రైల్వే స్టాండింగ్‌కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, కడప జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. శుక్రవారం ఒంటిమిట్ట వేదికగా జరిగిన రాములువారి కళ్యాణ ఉత్సవమునుకు సతీసమేతంగా హాజరై పట్టు వస్త్రాలు సమర్పించు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన శనివారం కడప విమానాశ్రయానికి తిరుగు పయనమయ్యారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎం.పీ సి.ఎం రమేష్ గారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కాసేపు ముచ్చటించారు. మంత్రులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత గారు మరియు ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు ముఖ్యమంత్రికి ఆత్మీయ వేడుకలు పలికారు.

# సినీ హాబ్‌గా విశాఖ

- **స్టూడియో స్థాపనకు అల్లు అరవింద్ లాంటి స్టార్ ప్రొడ్యూసర్ల ఆసక్తి**
- **ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కి భూమి కేటాయిస్తాం**
- **భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, ఏప్రిల్ 12, మేజర్‌న్యూస్ :** సినిమా పరిశ్రమను తరలించడం ద్వారా విశాఖను సినీ హబ్ గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. హైదరాబాద్ లో సినీ పరిశ్రమ కు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేయడం కూడా దీనికి ఒక కారణంగా పేర్కొన్నారు. కేవలం ఒక క్లబ్ గానే కాకుండా సినీ సాంకేతిక నిపుణులకు ఇక్కడ శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన ఉందని తెలిపారు. తిమ్మాపురం సమీపంలోని ఫిల్మ్ నగర్ సెంటర్ ను శనివారం సందర్శించిన ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడారు. తగిన మౌలిక సౌకర్యాలు కల్పిస్తే విశాఖ రావడానికి అనేకమంది నటీనటులు ఆసక్తి చూపిస్తున్నారని, ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టిందన్నారు. అల్లు అరవింద్ వంటి స్టార్ట్ ప్రొడ్యూసర్ లు స్టూడియో స్థాపనకు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. ప్రపంచంలో ఏ క్లబ్ లో లేని విధంగా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోర్ కమిటీ సభ్యుల తదనంతరం వారి వారసులు ఆ పదవుల్లో ఉండేలా నిబంధనలు మార్చుకున్నారని విమర్శించారు. విశాఖలో ప్రతిష్టాకరమైన వాల్తేర్ క్లబ్, గోల్ఫ్ క్లబ్, సెంచరీ క్లబ్ వంటి క్లబ్ లు అనేక ఏళ్లుగా నడుస్తున్నా, ఫిల్మ్ నగర్ సెంటర్ లా ఎప్పుడూ వివాదాస్పదం కాలేదన్నారు. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోసం గతంలో తొట్లకొండపై ప్రభుత్వమిచ్చిన 10 ఎకరాల భూమిపై పురావస్తు శాఖ అభ్యంతరం వ్యక్తపరచడంతో వెనక్కి తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సినీ పరిశ్రమకు చెందిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి సెంటర్ కు అవసరమైన భూమిని కేటాయించేలా (తరువాయి 2వ పేజీలో)

# జీవీఎంసీకి ఉత్తమ వసూలు సంస్థ అవార్డు

## అభినందించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఏప్రిల్ 12, మేజర్‌న్యూస్ :** 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.510 కోట్ల రూపాయల ఆస్తి , ఖాళీ జాగా పన్నులు వసూలు చేసి, మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవీఎంసీ) రాష్ట్రంలో మొదటి స్థానం సాధించింది. ఈ గొప్ప విజయాన్ని గుర్తిస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ విజయవాడలో జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మకి "ఉత్తమ వసూలు సంస్థ అవార్డు" అందజేశారు. ఈ అవార్డును అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్. సోమన్నారాయణ, జిల్లా కలెక్టర్ & కమిషనర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కి విశాఖ కలెక్టర్ కార్యాలయంలో అందించారు. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన అదనపు కమిషనర్ ఆర్. సోమన్నారాయణ, డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ నిష్టతో పని చేసి విజయాన్ని సాధించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**పూసపాటి రేగ, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ :** మండలంలోని హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలను శనివారం నిర్వహించారు. కుమిలి పురాతన ద్వాదశ దేవాలయంలో వేంచేసి ఉన్న హనుమాన్ ఆలయంలో ప్రధాన అర్చకులు ప్రసాదరావు శర్మ ఆధ్వర్యంలో కుంకు మార్చనలతోపాటు తమలపా కులతో కూడిన ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం హనుమాన్ కు పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూసపాటిరేగలో నిర్వహించిన అభయాంజనేయ స్వామికి ఆకు పూజా కార్యక్రమం తో పాటు సింధూర వర్ణం తో కూడిన కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## బైపీసీలో నెల్లిమర్ల విద్యార్థినికి జిల్లా ఫస్ట్ ర్యాంక్




**నెల్లిమర్ల, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:** ఇంటర్ ఫలితాల్లో నెల్లిమర్ల సీకేఎమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని రాష్ట్రస్థాయిలో సత్తా చాటింది. ఈ కళాశాలలో బైపీసీ గ్రూపు చదివిన బర్ల లలిత వెయ్యికి 989 మార్కులు సాధించింది. జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. గతేడాది ఫస్టియర్ ఫలితాల్లో కూడా లలిత జిల్లాస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన లలిత పట్టణంలోని ప్రభుత్వ వసతిగృహంలో ఉంటూ ఇంటర్మీడియట్ చదివింది. రాష్ట్రస్థాయిలో కళాశాలకు పేరు తీసుకొచ్చిన విద్యార్థినిని ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, సూపరింటెండెంట్ జోగారావు, అధ్యాపకులు అభినందించారు.

## పేద కుటుంబంలో వెలసిన విద్యా కుసుమం

### ఇంటర్‌లో 875 మార్కులు సాధించిన అభిషేక్



**మెరకముడిదాం ఏప్రిల్ 12 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండలం గర్భాం ఆదర్శ పాఠశాలలో చదువుకున్న రిట్టపల్లి. అభిషేక్ చదువుకు పేద, ధనిక తేడా లేదని నిరూపించాడు రిట్టపల్లి. అభిషేక్. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో వెయ్యి మార్కులు కు గాను 875 సాధించాడు. విద్యార్థి అభిషేక్ నేపథ్యం పేద కుటుంబం. తల్లి ,దండ్రులు రిట్టపల్లి తవిటియ్య, సునీత. పేద కుటుంబంలో జన్మించిన వ్యక్తి. అయినప్పటికీ తల్లి, తండ్రులు ప్రోత్సాహంతో, ఉపాధ్యాయ సిబ్బంది సలహాలు అభిషేక్ ఉత్తమ ప్రతిభను కనబడచడానికి కారణం అయ్యాయి. తల్లి, తండ్రులు అభినందించటంతో పాటు ప్రిన్సిపాల్ డి విఎస్ అరుణ, సిబ్బంది విద్యార్థి రెట్టపల్లి అభిషేక్ ను అభినందించారు.

## 14న అంబేద్కర్ జయంతి సభ ఏర్పాటు

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 12 (మేజర్ న్యూస్):** ఈ నెల 14 న పార్వతీపురం గిరిజన సామాజిక భవనం లో ప్రపంచ మేధావి, విజ్ఞానానికి ప్రతీక, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ జయంతి సభను గిరిజన సంక్షేమ సంఘం, జన విజ్ఞాన వేదిక, సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నాయకులు పాలక రంజిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం రంజిత్ కుమార్ మాట్లాడుతూ, సభ లో జన విజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం వీ ఆర్ కృష్ణా జీ, ఇతర నాయకులు పాల్గొంటారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొని సభ ను విజయవంతం చేయాలని రంజిత్ కుమార్ విజ్ఞప్తి చేసారు.

## శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతరోత్సవానికి విస్తృతమైన ఏర్పాట్లు



**విశాఖపట్నం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ :**విశాఖపట్నం, నెల 15వ తేదీన పెదవాల్తేరులోని శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం,అనువు పండుగను వేడుకగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.గాయత్రి శనివారం దేవస్థానంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ ఉత్సవానికి లక్ష నుండి లక్షా యభై వేల మంది భక్తులు హాజరుకానున్నారని ఈ నేపథ్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. దేవదాయ ధర్మాదాయ శాఖతోపాటు వివిధ ప్రభుత్వ విభాగాల సహకారంతో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు ప్రకటించారు. వృద్ధులు, పిల్లలతోపాటు సామాన్య భక్తుల సౌకర్యార్థం అప్పుఘర్,ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి దేవస్థానం వరకూ లెండి విద్యా సంస్థల సహకారంతో ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఏడాది చిన్న వాల్తేర్ లోని శిరిడి సాయి ఆలయం నుండి 18మంది మహిళలు ఆ రోజు ఉదయం 4.30గంటలకు హారతులతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని శ్రీ పోలమాంబకు సారె చీర పెడతారని తెలిపారు. ఈనెల 14వ తేదీన తొలేళ్ళ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని 15న అనుపు పండుగ, 22న మారువారం పండుగ 26వ తేదీన మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు.భక్తుల సౌకర్యార్థం దేవస్థానంలో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశామని రానున్న సోమవారం రాత్రి 12గంటలకు అమ్మవారి తొలిపూజ అనంతరం దర్శనాలు మొదలవుతాయని చెప్పారు. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు మద్దివారి పెద్దింటి నుండి చదన పట్టు మీదుగా 14 గ్రామాల పెద్దల సమక్షంలో అమ్మవారు దేవస్థానకు వెంచేయిస్తారని ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. ఉత్సవాలకు 30 లక్షల పైగా వ్యయం కానుందని, 40లక్షలకు పైగా ఆదాయం రానుందని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. దేవస్థానం ఆవరణలో విచారణ కేంద్రం ఏర్పాటు చేశామని ఏయూ మైదానంలో కార్ల పార్కింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు. భక్తులకు త్రాగునీరు, మజ్జిగ పంపిణీ చేస్తామని పిల్లలకు బిస్కట్స్ అంద చేస్తామని తెలిపారు.ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా గట్టి చర్యలు చేపట్టామని శ్రీ పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహిస్తామని కెగాయత్రి తెలిపారు ఫెస్టివల్ ఆఫీసర్గా దేవదాయ శాఖ సహాయ కమీషనర్ అన్నపూర్ణ వ్యవహారిస్తున్నారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు బైరెడ్డి పోతన్న రెడ్డి, గౌరురెడ్డి,శ్రీనివాసరెడ్డి,అప్పల దాసురెడ్డి,ఆనందరెడ్డి దేవస్థానం అర్చకులు శ్రీనివాసచార్యులు, చక్రవర్తి, అప్పలాచార్యులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)


## సినీ హబ్‌గా విశాఖ

చేస్తామని హామీ ఇచ్చారు.వైసీపీ హయంలో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను రాజకీయ పునరావాస కేంద్రంగా తయారు చేశారని గంటా మండిపడ్డారు. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేగా తనపై ఉందన్నారు. మధ్యతరగతికి సైతం అందుబాటులో ఉండేలా సభ్యత్వ రుసుం నిర్ణయించిన సెంటర్ లో ఎలాంటి వివాదాలు లేకుండా ఉండాలనే ఆలోచనతో పాత కమిటీని రద్దు చేసి, కొత్తగా ఎన్నికలకు వెళ్లాలని సభ్యులు నిర్ణయించారని వివరించారు. రాజకీయాలకు, గ్రూపులకు తావు లేకుండా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ విశాఖ అధ్యక్షుడిగా, ఐటీ అసోసియేషన్ అధ్యక్షుడిగా పని చేసిన అనుభవం తనకుందని, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను ఉన్నతమైన క్లబ్ గా తీర్చి దిద్దాలనే ఉద్దేశంతో అధ్యక్షుడిగా పోటీలో నిలిచానని తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో విశాఖకు 4వ స్థానం

చూసుకున్నాడు. పరీక్షల్లో తప్పానని తెలుసుకుని తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. తల్లిదండ్రులకు విషయం చెప్పగా.. ఏం భయపడవద్దని, మళ్లీ పరీక్షలు రాయ్యొచ్చని ధ్కెర్యం చెప్పారు. అనంతరం వారు పని మీద బయటకు వెళ్లగా చరణ్ కఠిన నిర్ణయం తీసుకున్నాడు. తీవ్ర ఆవేదనకు గురైన చరణ్ ఫ్యాన్‌కి ఉరివేసుకున్నాడు. గమనించిన స్థానికులు, కుటుంబసభ్యులు యువకుడిని కాపాడే ప్రయత్నం చేశారు. కొనఊపిరితో ఉన్న చరణ్‌ను హుటాహుటిన ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న యువకుడి తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. కష్టపడి కన్నీపెంచిన కుమారుడు ఇక తిరిగిరాడని తెలిసి కన్నీటి పర్యంతం అవుతున్నారు.

## పోస్టర్ రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి




**విజయనగరం కార్పోరేషన్, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:** పోస్టర్ రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పిలుపునిచ్చారు. నగరంలో వివిధ చోట్ల గోడలపై పోస్టర్లు అతికించడాన్ని గమనించి తక్షణమే వాటిని తొలగించాలని సిబ్బందికి కమిషనర్ ఆదేశించారు. దీంతో ప్రత్యేక బృందాలు వివిధ ప్రాంతాలలో పర్యటించి గోడలపై ఉన్న పోస్టర్లను తొలగించి వేశారు. అలాగే గోడ రాతలను కూడా చెరిపి వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ పోస్టర్ రహిత నగరంగా తీర్చిదిద్దాలన్న విషయమై ఇదివరకే చాలాసార్లు ప్రజలకు విజ్ఞప్తి చేసామన్నారు. అయినా కొంతమంది పోస్టర్లు, పేపర్లు అతికించి ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారన్నారు. అటువంటి పాస్టర్లను గుర్తించి అతికించిన ఆయా సంస్థలకు నోటీసులు జారీ చేయడంతో పాటు, అపరాధ రుసుములను కూడా విధించి వసూలు చేస్తామన్నారు. అలాగే ఎవరైతే పోస్టర్లను అతికిస్తారో ఆ సంస్థ లేదా వ్యక్తుల ద్వారానే మరల తొలగించి వేయిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా వివిధ సంస్థలు, ప్రజలు పై విషయాన్ని గుర్తించి ఎక్కడా పోస్టర్లు గాని గోడ రాతలు గాని చేపట్టరాదని మరోసారి తెలిపారు.




# మట్టి రోడ్డులు లేకుండా అభివృద్ధి చేస్తాం

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్



నర్సీపట్నం ఏప్రిల్ 12 మేజర్ న్యూస్: నర్సీపట్నం మున్సిపాలిటీ మట్టి రహిత ప్రాంతంగా మారుతుంది. మున్సిపాలిటీలో మట్టి రహితంగా, అన్ని సిమెంటు రోడ్లు నిర్మించేందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు చర్యలు తీసుకుంటున్నారని, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు.మున్సిపాలిటీలో వార్డుల పర్యటనలో భాగంగా, వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతితో కలిసి శనివారం పెదబొడ్డేపల్లి ప్రాంతంలోని 10, 11, 12, 14, 15వ వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ, గతంలో అయ్యన్నపాత్రుడు చేపట్టిన పాదయాత్రకు స్థానికులు బ్రహ్మరథం పట్టారని, ఆ సమయంలో యువత భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు.పెదబొడ్డేపల్లిలో మౌలిక సదుపాయాల కల్పనకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు రూ.55 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు.పెదబొడ్డేపల్లి ప్రాంతం ప్రత్యేక గుర్తింపు కలిగి ఉన్నదని, అయితే ఇటీవల కొంతమంది యువకులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ప్రచారం ఉందని, దీనిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ వ్యవస్థ ద్వారా ఇటువంటి కార్యకలాపాలపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటోందని అన్నారు. ప్రజలు తమ జీవిత శైలిని మంచిగా మార్చుకోవాలని సూచించారు.అదే విధంగా, పెదబొడ్డేపల్లిలోని అమ్మవారి గుడి నిర్మాణానికి అయ్యన్నపాత్రుడు ఇచ్చిన హామీ మేరకు ఈరోజు శంకుస్థాపన జరిపినట్లు తెలిపారు. మిగిలిన పనులను వీలైనంత త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సిలర్ గుడివాడ రాజునాయుడు, 11వ వార్డ్ ఇంచార్జ్ రెడ్డి రాజు, చల్ల పోతురాజు, 12వ వార్డ్ యాదగిరిదాస్, జల్లూరి రాజా, 14వ వార్డ్ జోగిపాలెం కౌన్సిలర్ ఇటమశెట్టి వరహాలమ్మ, సత్తిబాబు, 15వ వార్డ్ రెడ్డి అప్పలనాయుడు, ఇతర వార్డ్ కౌన్సిలర్లు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో శతశాతం రిజల్ట్.

దుంబ్రిగుడ, ఏప్రిల్ 12 మేజర్ న్యూస్:-

స్థానిక మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో శతశాతం మంది ఉత్తీర్ణులు కాగా, ప్రథమ సంవత్సరంలో 89 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 37 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 37 మంది ఉత్తీర్ణులు అవ్వగా వి మౌనా కుమారి అనే విద్యార్థిని 1000 మార్కులకు గాను 873 మార్కులతో టాపర్ గా నిలిచారు.ప్రథమ సంవత్సరంలో 38 మంది విద్యార్థులకు 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అవ్వగా వంతల మౌనిక అనే విద్యార్థిని 470 మార్కులకు గాను 373 మార్కులతో ఎంపీసీ గ్రూప్ లో నిలిచారు . ఈ కళాశాలలో ఒక ఎంపీసీ గ్రూప్ పే ఉంది. విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించడంతో ఆ పాఠశాల అధ్యాపకులు కె భవాని.విద్యార్థులను ప్రశంసించారు.

## నేడు పిజిఆర్ఎస్ రద్దు

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్: ఏప్రిల్ 14వ తేదిన డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించినందున ఏప్రిల్ 14వ తేది సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి కృషి:ఎమ్మెల్యే మత్స్యలింగం



అరకులోయ,ఏప్రిల్ 12,మేజర్ న్యూస్:గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం చెప్పారు.నియోజకవర్గం పరిధిలోని కాశీపట్నం గ్రామంలో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం పర్యటించి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ గ్రామాల సందర్శనలో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.కాశీపట్నం గ్రామస్తులకు మురుగు కాలువలు, తాగునీటి సమస్య పట్టిపీడిస్తున్నట్టు గుర్తించామని ఆయన తెలిపారు.కాశీపట్నంలో అవసరమైన మేరకు డ్రైనేజీలు లేకపోవడంతో ఎక్కడికక్కడే మురుగునీరు నిల్వ ఉండి పోతుండడం పట్ల ప్రాణాంతక రోగాలు ప్రబలుతున్నట్టు గ్రామస్తులు చెబుతున్నారని ఆయన చెప్పారు.కాశీపట్నం గ్రామస్తుల గ్రామాల పర్యటనలో తమ పార్టీ నాయకులు,కార్యకర్తలు గిరిజనుల సమస్యలను తెలుసుకొని తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో చర్చించి ఆ సమస్యలు దశలవారీగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.తమ నియోజకవర్గంలోని కొన్ని కళాశాలలు మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. విద్యా పురోగతికి కృషిచేసిన ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు. ఎంపీపీ శెట్టి.నీలవేణి కుమార్తె ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులతోఉత్తీర్ణులు కావడం అభినందించదగ్గవిషయమని ఆయన పేర్కొన్నారు.అంతకుముందు ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కాసేపు ముచ్చటించి స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో ఎంపీపీ శెట్టి. నీలవేణి, వైయస్సార్సీపి మండలశాఖ అధ్యక్షుడు కొర్రా. సూర్యనారాయణ, పంచాయతీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పాగి.అప్పారావు, వైసీపీ మండల కార్యవర్గ సభ్యులు చేపల. సన్యాసిరావు,జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

### సత్యనారాయణ స్వామి

## శిఖర కలశం పుణ ప్రతిష్ట

### కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు పద్మావతి



నర్సీపట్నం ఏప్రిల్ 12 మేజర్ న్యూస్: నర్సీపట్నం పురపాలక సంఘం బలిఘట్టం వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో జరిగిన పునః కలశ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , సతీమణి పద్మావతి మరియు కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య పూర్ణకుంభంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని ఆహ్వానించారు. అనంతరం సత్య దేవుడిని దర్శించుకున్న కుటుంబ సభ్యులు విషయ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ,నర్సీపట్నం పరిధిలో గత ఐదేళ్ల పాలనలో ఆలయాలన్నీ నిర్వీర్యమయ్యాయని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో నర్సీపట్నంలో పండుగలు, జాతరలు నిర్వహించకుండా పోలీసులను ఉసిగొల్పారని విమర్శించారు. నూకాంబిక ఆలయ పునర్నిర్మాణానికి అయ్యన్న కుటుంబం తన స్వంత నిధుల నుండి రూ. 10 లక్షలు చెల్లించినా, వాటిని తామే ఇచ్చినట్లు అప్పటి పాలకులు చెబుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. అంతేగాక, ఇదే ఆలయానికి సీఎంఆర్ రమణ రూ. 10 లక్షలు విరాళంగా ఇచ్చినప్పుడు లెక్క పత్రం లేకుండా దాన్ని కూడా కాజేశారని ఆరోపించారు.91వ సంవత్సరం తుఫానుతో నష్టపోయిన బలిఘట్టం వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయాన్ని, అయ్యన్నపాత్రుడు మంత్రిగా ఉన్న సమయంలో అన్నవరం సత్యదేవుని దేవస్థానం ద్వారా నిధులు తెచ్చి పునర్నిర్మించారని చెప్పారు. కానీ, గత ఐదేళ్లుగా ఆలయాన్ని నిర్లక్ష్యం చేసి, నిరుపయోగంగా వదిలేశారని వ్యాఖ్యానించారు. సజావుగా నిర్వహిస్తున్నట్లు, కల్యాణ మండపం నిర్మాణం, ఆధునిక వసతుల కల్పనకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారుఅన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయ ఈవో సుబ్బారావు మాట్లాడుతూ, 2023 డిసెంబరు 6న బలిఘట్టం రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అన్నవరం దేవస్థానం దత్తత తీసుకున్నదని తెలిపారు.

## కొత్తకోట కళాశాల్లో తగ్గిన ఉత్తీర్ణత.



రావికమతం, ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ : శనివారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో మండలంలో వివిధ కాలేజీ లకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. కొత్తకోట కళాశాల లోఉత్తి ర్ణత శాతం తగ్గింది. మరుపాక ఏపీ మోడల్ స్కూల్లో మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎం. సాయి లక్ష్మి 440,బైపీసీ గ్రూపులో ఆర్. సుప్రియ 429,సి ఈ సి గ్రూపులోఆర్. ప్రవళిక లు, ద్వితీయ సంవత్సరం ఎం పి సి గ్రూపులో జి. జోష్న 970,ఆర్. మౌనిక బైపీసీ గ్రూపులో 971,సి ఈ సి గ్రూపులో ఆర్. త్రివేణి 939మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ సత్యసునీల్ తెలిపారు.గర్లింకం కె జి బి వి లో మొదటి సంవత్సరం చదువుతున్న కోళ్ల రేవతి 440 మార్కులను 433 మార్కులుతో టాపర్ కాగా ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న పి అశ్విని 969 మార్కులు సాధించిందనీ ఇన్చార్జి స్పెషలాఫీసర్ భాను చెప్పారు కొత్తకోట జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 77 మంది పరీక్షలు రాయిగా 23 మంది ఉత్తీర్ణత తో ను ద్వితీయ సంవత్సరం 107 మంది పరీక్షలు రాయిగా 72 మంది ఉత్తీర్ణత తో ఫలితాల్లో పూర్తిగా వెనుకబడింది..

## ఇంటర్లో 92 శాతం

దుంబ్రిగుడ, ఏప్రిల్ 12 మేజర్ న్యూస్:-

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 92శాతం ఉత్తీర్ణత నమోదయ్యిందని ప్రిన్సిపల్ ఎంవీఎస్ నాయుడు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్లో 190మంది పరీక్షకు హాజరుకాగా 115 మంది ఉత్తీర్ణత సాధించగా 60శాతం వచ్చిందన్నారు. ఇంటర్ సెకెండ్ ఇయర్లో 180మందికి 171మంది ఉత్తీర్ణత సాధించగా 92 శాతం వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

### అకాల వర్షానికి రేకులు పైకప్పు పడిపోయిన గొర్రెలమెట్ట ఎంపీపీ పాఠశాల



కొయ్యూరు ఏప్రిల్ 12మేజర్ న్యూస్: బూదరాళ్ల పంచాయితీ పరిధిలో శనివారం వీచిన భారీ గాలులకు గొర్రెలమెట్ట గ్రామంలో ఉన్న ఎంపీపీ స్కూల్ రేకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.దీంతో విద్యార్థులు అయోమయం లో పడ్డారు.విద్యాభ్యసించాటానికి కూడా వీలులేదని కావున తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు మరమ్మతులు చేపట్టాలని బూదరాళ్ల పంచాయితీ సర్పంచి సాగిన ముత్యాలమ్మ, వార్డ్ సభ్యులు సంజీవ్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ .. శతశాతం ఉత్తీర్ణత



**తెర్లాం ఏప్రిల్ 12(మేజర్ న్యూస్):** ఈ ఏడాది జరిగిన ఇంటర్ పరీక్షల లో పెరు మాలి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత లో తమ సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎం.పి.సి. విభాగం లో 27 మందికి 26 మంది పాస్ కాగా బీ.పి సి.లో 31మందికి 31మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే సి. ఇ.సి.లో 23/23 మంది పాసయ్యారు. ఇక ప్రథమ సవంత్సరం లో 94/89 మంది ఉత్తీర్ణత సాధించి మండలాన్నికే పేరు తీసుకు వచ్చారు. కాగా పెరు మాలి ఆదర్శ పాఠశాల విద్యార్థులు బి.సింధు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎం.పి.సి.లో 1000/961 మార్కులు సాధించి తమ సత్తా చాటింది. అలాగే బీ.పి. సి లో జగదీశ్వరి 959 మార్కులు సాధించింది.అలాగే సి. ఇ.సి.లో హరీష్ 856 మార్కులు వచ్చాయి.వీరందరి విజయం పట్ల మండల ప్రజలు వారి తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపి హర్షం ప్రకటించారు.

## ఫలితాల్లో ఎస్‌విఎస్‌ఆర్ జూనియర్ కళాశాల ప్రభంజనం



**పూసపాటిరేగ,ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎస్ వి ఎస్ ఆర్ జూనియర్ కళాశాల సత్తా చాటింది. తాజాగా విడుదల అయిన పరీక్షా ఫలితాలలో 72 శాతం సాధించి ఎస్ వి ఎస్ ఆర్ కళాశాల ఉత్తమ ఫలితాలలో మేటిగా నిలిచింది. మొదటి సంవత్సరానికి సంబంధించి కళాశాలకు చెందిన శాలీల దుర్గాప్రసాద్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 456 అత్యధిక మార్కుల తో తన సత్తా చాటాడు. అదే విధంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎరుకొండ గ్రామానికి చెందిన బొంతు ఆదిలక్ష్మి 1000 మార్కులకు గాను 767 మార్కుల సాధించి ఫలితాలలో ప్రతిభ కనబరిచింది.ఫలితాలలో కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యంతో పాటు ప్రిన్సిపాల్ పైడిరాజు, సిబ్బంది హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తున్నారు.

## నెల్లిమర్లలో జనసైనికుల పూజలు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:** నియోజకవర్గ కేంద్రం నెల్లిమర్లలో శనివారం జనసైనికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని స్థానిక శ్రీరామ్ నగర్‌లో ఉన్న శ్రీ వైకుంఠ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో పూజలు జరిపించారు. 101 కొబ్బరి కాయలు కొట్టారు. అలాగే హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద జనసైనికులు పూజలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆవాల పూడిరాజు, పక్కి నాగరాజు, మజ్జి రాంబాబు, వాసు, అదపాక చిన్న, పైడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్వాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరీ



**బొబ్బిలి ఏప్రిల్ 12: మేజర్ న్యూస్:** ఇంటర్ ఫలితాల్లో విద్వాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఫస్టియర్ ఎంపిసిలో వి.పూజిత 465, ఎన్. దీక్షిత 465, ఎస్.జ్యోతి లక్ష్మి 464, బైపిసిలో వి.శ్రావణి 427 మార్కులు సాధించి విజయభేరి మోగించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో జి.మోహనరావు 988, బి.డీలారాణి 988, సిహెచ్ సుస్మిత 986, బైపిసిలో ఎం.దీపిక 964 మార్కులు సాదించి సత్తా చాటారు. ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎం.వేణుగోపాలనాయుడు, ప్రిన్సిపాల్ ఎల్.లక్ష్మిప్రసాద్, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## మత విద్వేషాలు జరకుండా ప్రజలు సహకరించాలి: సీఐ



**బొబ్బిలి, ఏప్రిల్ 12(మేజర్ న్యూస్):** మత విద్వేషాలకు జరగకుండా సహకరించాలని బొబ్బిలి సిఐ కే సతీష్ కుమార్ అన్నారు. మండలంలోని రాముడు వలస గ్రామంలో ఉన్న ఐజి బాప్టిస్ట్ చర్చి లో చర్చి అధ్యక్షులు సి హెచ్ యోహాను ఆధ్వర్యంలో చర్చి నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అన్యమత ప్రచారాల దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం జరిగిందని, వీటి వలన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు అ సాంఘిక కార్యక్రమాలు జరగవని సీఐ తెలిపారు. నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగడతాయని తెలి పారు. ఈ కార్యక్రమంలో చింతాడ డేవిడ్ , సి హెచ్ పోలీ ఎక్కసు, చింతాడ అజయ్ , జి అబ్రహం , వీధి పెద్దలు పాల్గొన్నారు.

## 22న కుమిలి దేవాలయ భూములకు వేలంపాట



**పూసపాటిరేగ, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:** మండలంలోని కుమిలి పురాతన ద్వాదశ దేవా లయ భూములకు మే 22న వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త నీలాపు రాజారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. దేవాలయం పరిధిలో ఉన్న కు మిలి, ఆత్మారాం అగ్రహారం గ్రా మాల పరిధిలో ఉన్న పల్లం, మెట్ట భూములకు వేలంపాట నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూములకు నైమా నిబంధనలు వర్తిస్తాయి అన్నారు. హిందూ మతానికి చెందిన వారే వేలం పాటలో పాల్గొనాలని, వేలం పాటలో పాల్గొనేవారు ధరావతు చెల్లించి వేలంపాటలో పాల్గొన వచ్చునన్నారు. వేలంపాటలో పాటను కైవసం చేసుకునేవారు ఒక ఏడాది శిస్తూ గాను ముందే చెల్లించాలి అన్నారు. మరిన్ని వివరాలకు గాను ద్వాదశ దేవాల యంలో ఉన్న ఆలయ అధికార సిబ్బందిని సంప్రదించవచ్చునని ఓ ప్రకటనలో తెలిపారు.




## ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎనలేనిది: ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:** ప్రజల భద్రత, నేరాల నియంత్రణలోను, శాంతిభద్రత పరిరక్షణలోను సిసి కెమెరాల పాత్ర ఎన లేనిదని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 12న అన్నారు. ప్రజల భద్రతలో సిసి కెమెరాల పాత్రను గుర్తించి, వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలను చేధించుటలోను సిసి కెమెరాలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. పబ్లిక్ మరియు ప్రైవేటు స్థలాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుతో చోరీలు, దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా నియంత్రించవచ్చునన్నారు. ఒకవేళ నేరం జరిగితే నేరం జరిగిన తీరును సిసి కెమెరాలు రికార్డు చేయడం వలన, ఫుటేజులు పరిశీలించి, వాటి ఆధారంగా కేసుల దర్యాప్తు చేపట్టడం, నేరస్థులను గుర్తించి, ఆయా కేసులను చేధించే అవకాశం ఉంటుందన్నారు. కొన్ని సందర్భాల్లో సిసి ఫుటేజులు ఆధారంగా సాక్ష్యాల సేకరణకు, కూడా కార్యాలయాల్లో, వ్యాపార లావాదేవీల్లో పర్యవేక్షణకు సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. పాఠశాలలు, విద్యాలయాలు, ఆసుపత్రుల్లోను, ముఖ్య కూడళ్ళలోను, మాట్లాడుతూ ఆ వాణిజ్యసముదాయాలు, అపార్టుమెంట్లులో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం వలన ప్రజల భద్రతకు భరోసా లభిస్తుందన్నారు. మత కలహాలను, దొంగతనాలను నియంత్రించుటలో భాగంగా దేవాలయాలు, చర్చిలు, మసీదుల వద్ద కూడా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియను ఆయా సబ్ డివిజను అధికారులు ప్రతీరోజూ పర్యవేక్షించాలని విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జిభవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్. రాఘవులును జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు.

## చదువుల తల్లి 'తనూజ'కు జేజేలు.!



**మెరకముడిదాం ఏప్రిల్ 12 మేజర్ న్యూస్:** మండలంలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో గర్భాం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినిలు విజయ దుందుభి మోగించారు. కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సర బైపిసి విద్యార్థిని తాడ్డి. తనూజ 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించి మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచింది. ఈమెకు పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ కుమారి, కళాశాల సిబ్బంది స్థానికులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మండలంలోని ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన తాడ్డి. తనూజా స్వగ్రామం గర్భాం. ఈమె తండ్రి సూర్యనారాయణ వ్యవసాయ కూలీ. తనూజ ప్రాథమిక విద్యను స్థానిక రవితేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అభ్యసించింది.

అప్పట్లో ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలో మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచింది. స్థానిక రవితేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ విజినిగిరి శంకర్ , స్థానిక నాయకులు, గర్భాం గ్రామస్తులు తనూజకు అభినం దనలు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఖరి ఇబ్బందికరం



**రామభద్రపురం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చర్యలు నామమాత్రంగా ఉన్నాయని ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు మడక బలారంనాయుడు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు పూర్తయినా ఇంత వరకు ప్రభుత్వ ఉద్యోగుల అంశాలపై దృష్టిసారించకపోవడంతో అసంతృప్తికి దారితీస్తుందన్నారు. జీపీఎఫ్, సరండర్ లీవు బకాయిలను చెల్లించాలని, పేరుకుపోయి ఎన 11 పీఆర్ సీ డీఏ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రిటైర్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు గ్రాడ్యూటీ, కమ్యుటేషన్తోపాటు పెన్షనరీ బెనిఫిట్స్ను వెంటనే చెల్లిం చాలని కోరారు. అలాగే తల్లికి వందనం పథకంను ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వారికే పరిమితం చేయాలన్నారు. ఈ సమావేశంలో స్టేట్ఎగ్జిక్యూటివ్మెంబర్ వెంకటనాయుడు కూడా పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో సంపత్ సాయి ప్రభంజనం

నరసన్నపేట ఏప్రిల్ 12 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణంలోని సంపత్ సాయి జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో సంపత్ సాయి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దూడ భారతి 988/1000 మార్కులు బైపీసీ విభాగంలో, తర్ర స్రవంతి 988/1000 మార్కులు ఎంపీసీ విభాగంలో అత్య ధిక మార్కులు సాధించి తమ సత్తా చాటారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలలో సూరపు శ్రావణి, పళ్ళ రవివర్మ 464 /470 ఎంపీసీ విభాగంలో మార్కులు సాధిం చి నరసన్నపేట పట్టణంలోనే అధిక మార్కులతో సంపత్ సాయి ఇంగ్లీష్ మీడియం జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులను వారి తల్లిదండ్రులను సత్కరించిన సంపత్ సాయి యాజమాన్యం. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రిన్సిపల్ బి.గణపతి రావు మాట్లాడుతూ సామాన్యమైన విద్యార్థులతో అసాధారణ ఫలితాలు



సంపత్ సాయికే సొంతమని, గ్రామీణ ప్రాం తాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిం చేందుకు కృషి చేస్తున్నామని, ఉత్తమమైన అను భవజ్ఞులైన అధ్యాపక బృందంతో నిరంతరం విద్యా బోధన చేస్తూ, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో సంపత్ సాయి జూనియర్ కళాశాల యాజ మాన్యం కృషి చేస్తుందని, సొంత భవనాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందిస్తూ, విద్యార్థుల ప్రగతికి అవసరమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని, దూర ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తూ విద్యార్థుల




సమగ్ర అభివృద్ధికి నిరంతరము కృషి చేస్తూ సంపత్ సాయి జూనియర్ కళాశాల తన ప్రభంజనాన్ని ఈ కార్య క్రమంలో యాజమాన్య సభ్యులు వెలమల భాస్కర రావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఈదులవలస ఏపీ మోడల్ కళాశాల ఉత్తమ ఫలితాలు...



పోలాకి ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ : పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కుల సాధించినట్లు ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం మొత్తం పరీక్షకు హాజరైన విద్యార్థులలో 93.4% ఫలితాలతో ఎంపీసీ విభాగంలో మక్క షర్మిల 955/1000, బైపీసీ విభాగంలో బొజ్జ భార్గవి 977/1000, ఎంఈసీ విభాగంలో ఇప్పిలి చాతుర్య 800/1000, సీఈసీ విభాగంలో చింతు పావని 785/1000 మార్కులు, 9 మంది విద్యార్థులు 950కు పైగా మార్కులు, 16 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించారని, మొదటి సంవత్సరం ఫలితాలలో81% తో ఎంపీసీ విభాగంలో 456 /470, బైపీసీ విభాగంలో కొన్న తులసమ్మ422/440, ఎం ఇ సి విభాగంలో బి గుణవతి 421/500, సీఈసీ విభాగంలో సీరపు సమీరా 446/500 మార్కులు 450 కి పైగా ఆరుగురు విద్యార్థులు, 400కు పైగా 20 మంది విద్యార్థులు ఇంటర్ ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## చేపల వేటపై 61 రోజుల నిషేధం

శ్రీకాకుళం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్: సముద్ర మత్స్య సంపదను రక్షించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మెకనైజ్డ్, మోటారు బోట్ల ద్వారా చేపల వేటపై నిషేధం విధిస్తూ మత్స్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు, అంటే మొత్తం 61 రోజులపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాదేశిక సముద్ర జలాల్లో చేపల వేట నిషేధం అమల్లో ఉంటుంది. ఈ మేరకు మత్స్య శాఖ ఉప సంచాలకులు వై. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నిషేధ కాలంలో మత్స్యకారులు సముద్రంలో వేట చేయకుండా సహకరించాలని ఆయన కోరారు. తల్లి చేపలు, రొయ్యలు సంతానోత్పత్తి చేసే ఈ కాలంలో వాటిని సంరక్షించడం, తద్వారా చేపల సంతతిని ప్రోత్సహించడం ఈ నిషేధం ముఖ్య ఉద్దేశమని వివరించారు.నిషేధాన్ని కట్టుబాటుగా అమలు చేయడానికై మత్స్య శాఖ, కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ, పోలీస్, రెవెన్యూ అధికారుల సహకారంతో గస్తీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత బోట్లను, అందులో ఉన్న మత్స్య సంపదను స్వాధీనపరచడంతో పాటు జరిమానాలు, డీజిల్ రాయితీ సహా ప్రభుత్వ సౌకర్యాల నిలిపివేత వంటి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నిషేధాన్ని గౌరవించి సహకరించాలని మత్స్య శాఖ విజ్ఞప్తి చేసింది.

## బందరువానిపేటను బాగు చేసే బాధ్యత నాది

### - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొందు శంకర్



గార, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:

మండలంలోని బందరువానిపేటను అన్ని విధాలుగా బాగు చేసి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొందు శంకర్ హామీనిచ్చారు. మండలంలోని బందరువానిపేటలో శుక్రవారం పల్లెనిద్ర చేసిన ఎమ్మెల్యే గొందు శంకర్ శనివారం ఉదయం సముద్ర తీర ప్రాంతంలో పర్యటించారు. అనంతరం గ్రామంలో గ్రామ ప్రజలతో రచ్చబండ వద్ద మాట్లాడుతూ గ్రామంలో శ్మశానవాటిక, లైటింగ్ హౌస్, సముద్రతీర ప్రాంతం, కాంపౌండ్‌వాల్, శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకు పరిశీలించానని చెప్పారు. గ్రామంలో సమస్యలను తెలుసుకునేందుకు పల్లెనిద్ర చేసినట్టు వివరించారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్‌టీ రామారావు ఈ ప్రాంతానికి వచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. ఆనాటి తరువాత ఇక్కడ సౌకర్యాలు ఏవీ ఇక్కడ కల్పించలేదని, ఎన్‌టీఆర్ స్ఫూర్తితో సముద్రంలోకి వెళ్లి చేపలను ఒడ్డుకు మోసుకొని వచ్చేందుకు, మార్కెట్‌కు తరలించేందుకు మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో ప్రత్యక్షంగా చూశానన్నారు. సముద్రంలో కొంత దూరం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామని వివరించారు. రోడ్డు కొట్టుకుపోకుండా రాళ్లతో నిర్మాణాలు చేపడతామని చెప్పారు. దీంతో చేపలను ఎక్కువ దూరం మోసే పరిస్థితిని బయట పడవచ్చునని అన్నారు. గ్రామంలో ఎక్కువ మంది మంచినీటి కుళాయిలకు మోటార్లు బిగించిన పరిస్థితిని పరిశీలించానని స్పష్టం చేశారు. రెండు రోజుల్లో సర్వే చేసి వారికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, వెంటనే మోటార్లు తొలగించకుంటే కఠినచర్యలు తీసుకుంటామని వివరించారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్‌ను అందజేస్తామన్నారు. గ్రామంలో చాలచాలని ఇళ్లల్లో ప్రజలు అనేక దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని త్వరలో గ్రామంలో అన్ని సదుపాయాలతో కూడిన కాలనీని నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కాలనీలను ప్రభుత్వం నిర్మించి ఇస్తుందా... లేది బిల్లులు చెల్లిస్తే లబ్ధిదారులే నిర్మించుకుంటారా అన్నది త్వరలో ముఖ్యమంత్రితో చర్చిస్తానని హామీనిచ్చారు. గ్రామంలో తన దృష్టిని వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించే బాధ్యతను నాది అంటూ ప్రజలకు హామీనిచ్చారు




## కోర్టు విధుల్లో ప్రతిభ కనబర్చి కేసుల్లో నిందితులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలి

### జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి లి.




శ్రీకాకుళం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:.కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కోర్టు విధుల్లో కోర్టు కోర్టు ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్ళు ప్రతిభ కనబర్చాలని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి కోర్టు లైజినింగ్ అధికారులకు సూచించారు. పోలీస్ శాఖలో కోర్టు కానిస్టేబుళ్ల పాత్ర చాలా కీలకం అని అయన అన్నారు. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టు రైజింగ్ అధికారులగా విధులు నిర్వహిస్తున్నా కోర్టు ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ తో జిల్లా పోలీసు కార్యాలయంలోకోర్టు కేసులు విచారణ, విధానం,వివిధ దశల్లో ఎదురవుతున్న సమస్యలు, వారంట్స్ అమలు, సాక్ష్యలను కోర్టులో హాజరు పరచడం,కేసు అభియోగ పత్రాలు దాఖలు,ఇతరత్ర విధి విధనాల పై జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాలకు పాల్పడిన నిందితులకు శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు.సాక్షులను సకాలంలో న్యాయ స్థానంలో హాజరు పరుస్తూ కోర్టు కానిస్టేబుళ్లు తీసుకోవాల్సిన చొరవే అతి ముఖ్యమైనదని పేర్కొన్నారు. కోర్టు వారు జారీ చేసిన వారెంట్లు, సమన్లు నేరస్తులకు సత్వరమే అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కానిస్టేబుళ్లకు సూచించారు.కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత ఎస్సై,సీఐ లకు తెలియజేయాలని సూచించారు. కేసుల వివరాలను కోరు క్యాలెండర్ నందు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని,కేసు ట్రయల్స్ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సలహాలు, సూచనలు స్వీకరించాలని కోర్టు కానిస్టేబుళ్లను ఎస్పీ ఆదేశించారు.కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు, సీసీటీఎన్ఎస్ అప్లికేషన్,సీఎంఎస్ (కోర్టు మానిటర్ సిస్టమ్)లో డేటా ఎంటర్ చేయాలని అన్నారు. దీని ద్వారా ప్రతిరోజు కోర్టులో ప్రక్రియ ఎలా ఉంటుందనేది ఆన్లైన్లో వెంటనే అధికారులకు తెలుస్తుందని,కోర్టు కానిస్టేబుళ్ల పని సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజు కోర్టులో ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినట్లయితే వర్క్ పెండింగ్ లేకుండా ఉంటుందని పలు ముఖ్యమైన అంశాలపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు.ఈ కార్యక్రమంలో (సిఎంఎస్) కోర్టు మానిటరింగ్ సిస్టం ఎస్సై కోటేశ్వర రావు,కోర్టు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ ఏఎస్ఐలు పాల్గొన్నారు.


## ఈదులవలస ఏపీ మోడల్ కళాశాల ఉత్తమ ఫలితాలు...






పోలాకి ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ : పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కుల సాధించినట్లు ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం మొత్తం పరీక్షకు హాజరైన విద్యార్థులలో 93.4% ఫలితాలతో ఎంపీసీ విభాగంలో మక్క షర్మిల 955/1000, బైపీసీ విభాగంలో బొజ్జ భార్గవి 977/1000, ఎంఈసీ విభాగంలో ఇప్పిలి చాతుర్య800/1000, సీఈసీ విభాగంలో చింతు పావని 785/1000 మార్కులు, 9 మంది విద్యార్థులు 950కు పైగా మార్కులు, 16 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించారని, మొదటి సంవత్సరం ఫలితాలలో81% తో ఎంపీసీ విభాగంలో 456 /470, బైపీసీ విభాగంలో కొన్న తులసమ్మ422/440, ఎం ఇ సి విభాగంలో బి గుణవతి 421/500, సీఈసీ విభాగంలో సీరపు సమీరా 446/500 మార్కులు 450 కి పైగా ఆరుగురు విద్యార్థులు, 400కు పైగా 20 మంది విద్యార్థులు ఇంటర్ ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అమ్మ వలస గ్రామాన్ని పర్యటించిన రాష్ట్ర సర్ప్ అదనపు సీఈఓ



**పాచిపెంట, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ :** మండలంలో గల అమ్మ వలస గ్రామం ను రాష్ట్ర సర్ప్ అదనపు సీఈవో కె శ్రీ రామ్ నాయుడు మరియు మన్యం జిల్లా డిఆర్డిఏ పిడి సుధారాణి శనివారం పర్యటించారు. మహిళ సంఘాల వార్షిక అప్పులు మరియు జీవన ఉపాధిల పై సర్వే నిర్వహించారు. వార్షిక అప్పులు మరియు జీవనోపాదులు ప్రణాళికలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించిందని తెలిపారు. రాష్ట్రంలో 1.50 వేలు మంది ఎన్యూమీటర్ లను ఏర్పాటు చేసి సర్వే నిర్వహిస్తున్నారనీ అదనపు సీఈఓ తెలిపారు. ఈ సర్వే జరుగుతున్న తీరును రాష్ట్ర సర్ప్ అదనపు సీఈఓ కె.శ్రీరాములు నాయుడు గంగమ్మ గ్రామ సంఘం పరిధిలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు సభ్యులు ఒక గ్రూపు గా ఏర్పడి ఆదాయం వచ్చే ఆక్టివిటీ నిర్వహిస్తే, అధిక ఆదాయం వస్తుందని, ఆ విధంగా ఆలోచన చెయ్యాలని తెలిపారు. ప్రస్తుతం స్త్రీ నిధి పథకంలో తీసుకొన్న రుణాలకు రూ 0.90 శాతం వడ్డీ పడగా, ఆ వడ్డీని 0.70 శాతానికి తగ్గించడానికి ప్రణాళికులు సిద్ధం చేస్తున్నామని, ఎక్కువ మంది సబ్యులు స్త్రీ నిధి పథకంలో అప్పులు తీసుకోవాలని, అలాగే మహిళా సంఘాలు సభ్యులు పొదుపు నుండి కూడా అప్పులు తీసుకొని, సంఘం ఆదాయం పెంచాలని కోరారు. గతంలో తీసుకొన్న అప్పులు ఏ జీవనోపాధి కోసం వినియోగించారని సభ్యులను ప్రశ్నించగా, అదే గ్రామానికి చెందిన లక్ష్మీ గణపతి సంఘానికి చెందిన రౌతు లక్ష్మీ గతంలో తీసుకొన్న బ్యాంక్ లింకేజ్ రుణం రూ. 70 వేలు తీసుకున్నామని రోజుకు 10 లీటర్లు పాలు అమ్మగా, నెలకు రూ 12 వేలు ఆదాయం వస్తుందని తెలియజేశారు. అలగే అదనపు సీఈవో సర్వే చేస్తున్న ఎన్యూమునీటర్ జట్ల పార్వతి మాట్లాడి సబ్యులకు సర్వే ఏ విధంగా చేస్తున్నావని, ఒక సభ్యురాలు ఆదాయం ఏ విధంగా లెక్కిస్తున్నారని ప్రశ్నించగా, ప్రస్తుతం వస్తున్నా ఆదాయంలో ఖర్చులు పోనీ వచ్చిన మొత్తాన్ని ఆదాయంగా లెక్కిస్తున్నామని తెలుపగా, అదనపు సీఈఓ సంతృప్తి చెందారు. అలాగే మహిళా సంఘాలు సభ్యులు తప్పనిసరిగా ప్రతి నెల సమావేశాల పెట్టుకోవాలని, ఈ ఏడాది నుండి ప్రతి సంఘం ఒక సమావేశం స్థలం నిర్ణయించుకొని, జియో ఫినిషింగ్ చెయ్యాలని, ఇక నుండి ప్రతి సంఘం ఆ స్థలానికి వెళ్ళి సమావేశం పెట్టుకుంటేనే సమావేశం పెట్టినట్లు అవుతుందని తెలియజేశారు. పాడేరు, విశాఖపట్నం జిల్లాలో పర్యటించానాని, అమ్మలసలో ఎన్యూమీటర్ లకు ఈ సర్వే పై పూర్తి అవగాహన ఉందని తెలియజేశారు. ఈ సమావేశంలో మన్యం జిల్లా డిఆర్డిఏ పీడీ సుధారాణి, ఇన్ చార్జి ఏసి శివున్నాయుడు, సిసిలు పి. రామకృష్ణ రావు, కె. భాస్కరరావు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎంజెపిఎపి గురుకులం హవా

### సీనియర్ ఇంటర్లో శతశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:** పట్టణంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ బాలికల గురు కుల కళాశాల విద్యార్థులు హవా కొనసాగిం చారు. శని వారం ప్రకటించిన ఫలితాల్లో సీనియర్ ఇంటర్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధిం చారు. ఈ కళాశాల నుంచి మొత్తం 91 మంది సీనియర్ ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీలో వేమల కీర్తన 982, బైపీసీలో బండి శాంతి 980, సీఈసీలో మజ్జి త్రివేణి 956 మార్కులు సాధించి, కళాశాల టాపర్లుగా నిలిచారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ బీకేబీబీ రావు, అధ్యాపకులు అభినందించారు.

# వైసీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడితే సహించం

- **బెదిరింపులకు పాల్పడితే ప్రైవేటు కేసులు పెట్టేందుకు వెనుకాడం**
- **మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి**



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 12 (మేజర్ న్యూస్):** వైసిపి కార్యకర్తలు, నాయకులపై తప్పుడు కేసులు పెడితే సహించేది లేదని, అటువంటి వారిపై ప్రైవేటు కేసులు పెట్టేందుకు కూడా వెనుకాడ బోమని మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి అన్నారు. శనివారం ఆమె గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్ పేట పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన చేపట్టిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కార్యకర్తలపై అనవసరంగా కేసులు నమోదు చేసి పోలీస్ స్టేషన్లో చుట్టూ తిప్పడం బాధాకరంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో నాయకులను,కార్యకర్తలను ఇబ్బందికి గురి చేయడం దురదృష్టకరమని అన్నారు. కూటమి నాయకులు ఎటువంటి ఫిర్యాదు లేకుండా ఒక్క ఫోన్ కాల్ తోనే పోలీసులు కేసు కట్టడం బాధాకరమని అన్నారు. గతంలో మేము చాలాసార్లు ఫిర్యాదులు చేశామని కానీ కేసులను నమోదు చేయకుండా పోలీసులు దాచారం చేశారని అన్నారు. తాను గతంలో ఒకసారి ఎమ్మెల్యే గాను మరోసారి డిప్యూటీ సీఎం గారు పనిచేశానని ఎప్పుడో కూడా పనికిమాలిన కేసులను ఎవరిపైనా నమోదు చేయించలేదని అన్నారు. కోపం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో వైసిపి కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం భావ్యం కాదని హెచ్చరించారు. అంతకాకుండా వార్తలు రాసిన మీడియా వాళ్ళను కూడా ఇరికించడం సరికాదని అన్నారు. ఇకనుంచి తానే వాట్సప్ గ్రూపులను కూటమి నాయకులపై పోస్టులు పెడతానని, తనపై ఎటువంటి కేసులు నమోదు చేస్తారో చేసుకోండి అని అన్నారు.కురుపాం ఎమ్మెల్యే వత్తిడితోనే కేసులు పెట్టడం సరికాదని అధికారం ఎప్పుడూ ఒకరి దగ్గరే ఉండదని పదవులు మారుతాయి అని ఆలోచించాలని అన్నారు. ఇక కృపను నియోజకవర్గంలో నా జోలికి వచ్చిన కార్యకర్త జోలికి వచ్చిన ఎవరిని వదలబోమని హెచ్చరించారు. కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వర్ కి మంచి అవకాశం ఓటర్లు ఇచ్చారని దానిని సక్రమంగా వినియోగించుకోవాలని ఇదే అవకాశం గా భావించుకోకూడదని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల కోసం కార్యకర్త కోసం చక్కగా వినియోగించుకోవాలని హితవు పలికారు. ఉమా లక్ష్మీపురం మండల కన్వీనర్ పాడి సుధా గతం ఏమిటో తెలుసుకోవాలని అన్నారు.కష్టం మాదైతే ఫలితం మీదా ఇది సిగ్గుపడాలని అన్నారు. కురుపు నియోజకవర్గంలో 300 కోట్లతో ఐటిడిఏ లో పనులు కోసం నిధులు మంజూరు చేశామని మంత్రి ఎమ్మెల్యేలకు ఈ విషయంపై చాలెంజ్ విసురుతున్నానని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు ఏవి చేపట్టలేదని అన్న మేరకు పై విధంగా పుష్పశ్రీవాణి స్పందించారు. మా హయాంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను మీరు వస్తే మేమే చూపిస్తామని అన్నారు. మీరు మంజూరు చేసినట్లయితే మీడియాకు ప్రొసీడింగ్స్ చూపించాలని అన్నారు. తన హయాంలో నియోజకవర్గంలో కానసింగి, కోనగూడ, దొంగిరికెక్కువ తదితర రోడ్లన్నీ మేమే నిధులు మంజూరు చేసామని అన్నారు. మేము వేసిన రోడ్లను మీరు వేశారని చెప్పడం ఎంతవరకు సమంజస్మని దీనిపై సిగ్గుపడాలని అన్నారు. రైతులకు మేలు చేసే విధంగా ప్రస్తుతం రావాలా చుక్క నీరు లేదని రైతులు గగోలు పెడుతున్నారని అన్నారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని ఉద్దేశించి మీ డిపార్ట్మెంట్ మీద దృష్టి పెట్టండని అనవసర రాజకీయాలకు తావివ్వకూడదని ఇవ్వకూడదని సూచించారు. మీరు మంత్రిగా పదవి చేపట్టిన మొదటి సంతకం కూడా నేటికి నెరవేర్లేదని గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో రాత్రి పూట ఏం జరుగుతుందో ఒకసారి పరిశీలించండి అని సలహా ఇచ్చారు. నేటికీ గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న పదిమంది విద్యార్థులు మరణిస్తే ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని అన్నారు. తమ పైన గౌరవంగా సత్య విమర్శ చేయాలని మీకు వచ్చే మంచి అవకాశాన్ని చివరి అవకాశం గా చేసుకోవద్దని కురుపాం ఏమని జగదీశ్వరీకి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి లకు సూచన చేశారు. ఈమె వెంట కురుపాం గుమ్మలక్ష్మీపురం ఎంపీపీలు శెట్టి పద్మావతి, కె.దీనమయ్య, వైసిపి నాయకులు ఎన్. గోపాల్, సర్పంచులు బి. గౌరీ శంకర్రావు, ఆర్.చైతన్య స్రవంతి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, ఏప్రిల్ 12 (మేజర్ న్యూస్):** మండలములోని ఎల్ కోట మేజర్ పంచా యతీలో తహసీల్దార్ ఆఫీస్ వెనుక గల సచివాలయ పై అంతస్థులో ఎల్ కోట జామి వేపాడ మండలాలకు సంబంధించిన సర్కిల్ సి ఐ కార్యాలయాన్ని శనివారం ఉదయం ఎమ్మెల్యే కోళ్ల చేతులు మీదగా ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవము లో గ్రామ సర్పంచ్ కెఋ పార్వతి సి ఐ ఎల్ అప్పలనాయుడు పాల్గొన్నారు ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతు సమాజంలో శాంతి భద్రతలు కాపాడటం లో పోలిసుల పాత్ర కీలకమైందని మూడు మండలాల సర్కిల్ కేంద్రం ఎల్ కోట లో ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ అవుతాయి అన్నారు సమన్యాయాన్ని అందించేందుకు కృషి చేయాలని పోలీసులకి సూచించారు సి ఐ ఎల్ అప్పలనాయుడు మాట్లాడుతూ ఇంతకు ముందు బొద్దాం లో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని అయితే ఎల్ కోట లో ఏర్పాటు చేయడం ద్వారా మూడు మండలాల ప్రజలకు దగ్గర ఉంటుంది అన్నారు ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది ప్రతి స్టేషన్ లో పాటించాలీ అని అప్పుడే బాధితులు తమ సమస్యను ధైర్యంగా చెప్పుకోగలరు అన్నారు సర్కిల్ పరిధిలోని మూడు మండలాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా పటిష్ట చర్యలు తీసుకుంటాను అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు బొద్దాం సర్పంచ్ రమణ మూర్తి ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ జామి ఎస్ ఐ జనార్దన్ ఏ ఎస్ ఐ లు శ్రీనివాసరావు ముల్లేశ్వర రావు ఎచ్ సి పాపా రావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నేతలు ఆదేశాలతో తలొగ్గిన అధికారులు: లక్ష్మణరావు



**రామభద్రపురం మేజర్ న్యూస్:** బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరులో కూటమి నేతల ఆదేశాలతో అధికారులు తలొగ్గి అర్హులకు అన్యాయం చేస్తున్నారని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు విమర్శించారు. మండలకేంద్రంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా ఇవవాల్సిన రుణాలను తమకు నచ్చిన వారికి కట్టబెట్టి ప్రహసనంలా మార్చేశారన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు వేలల్లో వచ్చినా రుణాలు ఇచ్చేది కొందరికే కావడం ఒక వంతైతే అవీ కూడా పప్పు బెల్లంలా పచ్చనేతలు పంచుకున్నారన్నారు. నిరుద్యోగ యువత తమ కాళ్లమీద తాము నిలబడి స్వయం ఉపాధి సాధించేందుకు ఉద్దేశించిన ఉపాధి రుణాలు వాయుకులు పంచుకోవడం హాస్యస్పదంగాఉందన్నారు.నిబంధనలు ప్రకారం అధికారులు,బ్యాంకు అధికారులు కలిసి ఇంటర్వ్యూలు నిర్వహించి గుర్తించిన అర్హులకు రుణాలను మంజూరు చేయాలన్నారు. అలా కాకుండా అధికారులను డమ్మీలను చేయడంతో అర్హలత ఉన్నవారికి రుణాలు ఇచ్చే అవకాశం అధికారకులకు లేకుండా పోయిందన్నారు. అధికారులు కూడా అర్హత ప్రామాణికంగా ఇవ్వాల్సిన సబ్సిడీ రుణాలను నింబధనలను విస్మరించి కూటమి నేతలు చెప్పిన వారి పేర్లు జాబితా మాత్రమే బ్యాంకులకు పంపించారని ఆరోపించారు. ఎమ్మెల్యే చేబితేనే రుణాలుమంజూరు చేస్తామని నేరుగా అధికారులే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు.ఎంతో పేద వారు సంక్షేమ పథకాలు అనుభవించారన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, పాల సొసైటీ అధ్యక్షుడు చొక్కాపు రామకృష్ణ, పీఏసిఎస్ మాజీ అధ్యక్షుడు కిర్ల చంద్రశేఖర్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు డర్రు పైడిరాజు.కనిమెరక అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# ప్రాణానికి రక్షణ హెల్మెట్






**సీతానగరం ఏప్రిల్ 12 మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మరిన్ని మరణాల సంఖ్య పెరగడానికి వానచోదకులు హెల్మెట్లు ధరించకపోవడమే కారణాలుగా నిలుస్తున్నాయి ద్విచక్ర వాహనాల్ని నడిపే వాహన చోదకులు ముందుగా హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవలసిన అవశ్యకత ఎంతో ఉంది. హెల్మెట్ ధరించాలంటే అనేకమంది వానచోదకులు ఇబ్బందిగా ఫీల్ అవుతున్నారు కానీ ఎంత విపత్యర పరిస్థితులు వచ్చినప్పటికీ వాహనము నడిపే తప్పుడు మాత్రం హెల్మెట్ ధరించడం మంచిదని విషయం గుర్తించుకోవాలని హెల్మెట్ మీ తోడుంటే ప్రమాదాలు జరిగినప్పుడు స్వల్ప గాయాలతో బయటపడవచ్చు హెల్మెట్ పెట్టకపోవడంతో ప్రమాదాలకు గురై హాస్పిటలకు లక్షల్లో వేళల్లో రూపాయలను చెల్లించుకుంటున్నారు. ఇటీవల ట్రాఫిక్ నిబంధన పై అవగాహన కల్పిస్తూ హైకోర్టు ఆదేశాలతో కేంద్రం. రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన కొత్త మోటర్ వాహనాల చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నారు కొత్త నిబంధనల ప్రకారం ద్విచక్ర వాహనంలో వెనక కూర్చున్న వ్యక్తికి కూడా హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలి హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే వెయ్యి రూపాయలు జరిమానా వెనక కూర్చున్న వ్యక్తికి కూడా హెల్మెట్ లేకపోయినా సరే వెయ్యి రూపాయలు బీమా లేకుండా వాహనం నడిపితే 2వేలు రూపాయలు రెండోసారి 4వేలు లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5వేలు లైసెన్స్ లేని వ్యక్తులకు వాహనం ఇస్తే 5వేలు మైనర్లు వాహనాలు నడిపితే పదివేల రూపాయలు ఇలా కొత్త నిబంధనలు ప్రవేశ పెట్టారు వాహనాల చట్టాలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన సదస్సులు ఎప్పటికప్పుడు స్థానిక ఎస్సై ఆధ్వర్యంలో మండలంలో నిర్వహిస్తున్న ఫలితం లేకపోతుంది నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసే యువతకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్న మార్పు రావడం లేదు మండలంలో పోలీసులు హెల్మెట్ ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ వాహన చోటకులకు పలుసార్లు అవగాహన సదస్సులు పెక్సీల ద్వారా చైతన్యవంతులను చేస్తున్నారు అలాగే కారు. ఆటో నడుపుతున్న డ్రైవర్ల కూడా నిర్లక్ష్యంగా అతి వేగంగా వాహనాలు నడపడం వల్ల అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు ముఖ్యంగా కారులో ఉన్న అందరూ సీట్ బెల్ట్ పెట్టుకోవాలి దానివల్ల రక్షణ కవచం ఉంటుంది జాతీయ రహదారిపై ప్రయాణించేటప్పుడు అతి స్పీడ్ కాకుండా నిబంధనలు మేరకు డ్రైవింగ్ చేయాలి అలాగే వాహనం నడుపుతున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనే డ్రింక్ చేయకూడదు పోలీసులు సూచన సలహాలు పాటించాలి అతివేగం ప్రమాదకరమని గుర్తించాలి. వాహన చోదకులు నిర్లక్ష్యం వీడితే రోడ్డు ప్రమాదాలు మరి జరగవు వాహన చోదకులారా తస్మాత్ జాగ్రత్త సుమా.....

**ఎం రాజేష్, సీతానగరం ఎస్సై**

ద్విచక్ర వాహనదారుల్లో సరైన అవగాహన లేకపోవడం రహదారి భద్రతలు పాటించక పోవడం ప్రమాదంలో మెలకువలు తెలుసుకోవడం ద్విచక్ర వాహనాల సీసీ ఎక్కువ ఉండటంతో స్పీడ్ ఎక్కువగా పోవడంతో కంట్రోల్ చేయలేక ప్రమాదాలకు గురవుతున్నారు దానికి తోడు పిల్లలు కోరినట్లు తల్లిదండ్రులు వాళ్ళకి హై స్పీడ్ ద్విచక్ర వాహన లు కొనడంతో కంట్రోల్ చేయలేక ప్రమాదాలకు గురవుతున్నారు బండి తీస్తున్నారు గాని దాంతో తలకి రక్షణగా హెల్మెట్ ధరించమని యువతకు తల్లిదండ్రులు చెప్పడం లేదు పిల్లలు చెప్పినట్లు తల్లిదండ్రులు వింటు న్నారు కాబట్టి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రమాదాలు నియంత్రించాలంటే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత రహదారి యొక్క నియమా నిబంధనలు తప్పక పాటిస్తే ప్రమాదాలను కొంతమేరకు అరికట్టవచ్చు.

## ఇంటర్ ఫలితాల్లో పతిభ చూపిన మోడల్ స్కూల్ విద్యార్థినీలు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:**లక్కవరపుకోట మండల కేంద్రం లో గల ఏపీ మోడల్ స్కూల్ & కాలేజీ విద్యార్థినిలు శనివారం విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో సెకండ్ ఇయర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థినీలు తమ ప్రతిభ కనబర్చారు ఎంపీసీ సెకండ్ ఇయర్ లో గ్రంధి శ్రీ చందన 979/1000 కొణతల ప్రవళిక 850/1000 ఫస్ట ఇయర్ లో కోటన రాజేష్ 457/470 గర్భపు నవీన్ కుమార్ బై పీ సి 399/470 మార్కులు సాధించగా ఎంపీసీ లో సెకండ్ ఇయర్ 89% ఫస్ట్ ఇయర్ లో 78% పాస్ ఫలితాలు సాధించినట్టు ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలిపారు

## నేడు వైసీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**చీపురుపల్లి ఏప్రిల్12 మేజర్ న్యూస్:** వైసీపీ ఆధ్వర్యంలో 14న నిర్వహించనున్న బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆ పార్టీ నాయకులు శనివారం పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. అంబేద్కర్ 135వ పుట్టినరోజు వేడుకలను జిల్లా, మండల, బిసి, దళిత బహుజన వైసిపి నాయకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తామని వారు వివరించారు. ఈ సమావేశంలో నాయకులు కోరుకొండ దాలయ్య, అడ్డూరి కృష్ణారావు, తీగల బోసు బాబు, దన్నాన కన్నయ్య, మంగళగిరి యగ్నేష్, శివ, బోనెల నాగేంద్ర పాల్గొన్నారు.

## సముద్రారెడ్డికి కేం బ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:** ప్రతి సంవత్సరం భారతదేశంలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచి విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు ఇచ్చే గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ఆధ్యాత్మిక రంగంలో కాశీపట్నంలో వైకుంటగిరి అనంత వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించిన కర్రి సముద్రా రెడ్డికి ఈరోజు ఢిల్లీలో ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గాన హై కమిషనర్ లూయిస్ ఓబంగ్ మరియు పాలస్తీనా ఎంబసీ కౌన్సిలర్ బసేం ఎఫ్ హెలిస్ మరియు బాలీవుడ్ హీరో రాహుల్ రాయ్ మాట్లాడుతూ ఇలాంటి విశిష్ట అవార్డులు ఇవ్వడం భవిష్యత్తు తరాలకి మరింత స్ఫూర్తినిస్తుందని ఆయా రంగాలలో ఈ దేశానికి సేవలందించడం హర్షినియమని ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి సమాజాభివృద్ధికి తోడ్పడాలని విద్య వైజ్ఞానిక పారిశ్రామిక రంగాలలో యువతని అభివృద్ధి చేసేందుకు వీరందరూ తోడ్పడాలని ముఖ్యంగా సుమారు నాలుగువేల అడుగుల ఎత్తున కొండపైన వైకుంటగిరి లాంటి పెద్ద క్షేత్రాన్ని నిర్మించడం ఈ దేశంలో ఎన్నో ఆధ్యాత్మిక సంస్థలకి ఒక దారి చూపడం అవుతుందని పలువురు వక్తలు కొనియాడారు. అంతేకాకుండా మీరు చాలా క్లిష్టమైనఅరణ్య ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కూడా లేని ప్రాంతాలలో సుమారు 18 కిలోమీటర్లు ఘాట్రోడ్డు నిర్మాణం చేపట్టడం చాలా సాహసోపేతమైన పని అని ఇంత మంచి ప్రజా ప్రయోజన కార్యక్రమం చేసినటువంటి కర్రి సముద్రారెడ్డి శ్రీ గౌరవ డాక్టరేట్ పురస్కారం అందించడం ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఇచ్చిన పురస్కారంగా భావించాలని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉండే గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ యూ.ఎన్ . మల్లిక్ తోపాటు కొంతమంది ఐఏఎస్లు ఎన్నో యూనివర్సిటీకి సంబంధించిన సీఈవోలు వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఈరోజు ఢిల్లీ సూరజ్ కుండ్ లో జరిగింది

## ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ సాధించిన విద్యార్థి



**తెర్లాం ఏప్రిల్ 12 (మేజర్ న్యూస్):** మార్చి నెలలో జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలలో రాగాల రామ్ చరణ్ రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించాడు .మండల పరిధిలోని పాములవలస గ్రామానికి చెందిన రాగాల ధనంజయ నాయుడు కుమారుడు రాగాల రామ్ చరణ్ 4 70 మార్కులు గాను 466 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించాడు .రామ్ చరణ్ తండ్రి ధనుంజయ నాడు విశాఖపట్నంలో ఓ ప్రైవేట్ సంస్థలో లెక్చరర్ గా పనిచేస్తూ రామ్ చరణ్ విజయానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించేవాడు. రామ్ చరణ్ విశాఖ నారాయణ కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతూ తండ్రి బాటలో పయనించాలని ఆలోచనతో తన చదువును కొనసాగిస్తూ వస్తున్నాడు తల్లి సంధ్యారాణి తన కుమారుని చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి క్రమశిక్షణతో ఉండాలని తెలియజేస్తూ భవిష్యత్తు కోసం బాగా చదవాలని నిరంతరం తల్లి ఒక శ్రేయోభిలాషిగా చెబుతూ వస్తుండేది .తల్లిదండ్రుల పట్ల వినయ విధేయతలు కలిగిన రాంచరణ్ చదువు పట్ల ఆకర్షితుడై అధ్యాపకుల దృష్టిలో కూడా గౌరవభావంతో మెలుగుతూ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను 466 మార్కులు సాధించి అటు కళాశాల యాజమాన్యానికి ఇటు పాములవలస గ్రామ ప్రజలకు వన్నెతెచ్చిన వ్యక్తిగా కొనియాడకు తప్పదు. అతని విజయం పట్ల గ్రామ సర్పంచ్ ప్రతినిధి చప్ప ఈశ్వరరావు గ్రామ పెద్దలు అందరు కూడా హర్షం వ్యక్తం చేస్తూ కళాశాల యాజమాన్యానికి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## గురుకుల విద్యార్థి జస్వంత్ ఇంటర్ ఫలితాల్లో సత్తా




**పూసపాటిరేగ,ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ :** మండలంలోని కొప్పెర్ల గురుకుల బాలుర గురుకుల విద్యాలయంలో ఫలితాలు ఆశాజ నకంగా నిలిచాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 65 శాతం ఉత్తమ ఫలితాలు సాధించగా, ప్రథమ సంవత్సర ఇంటర్ ఫలితాల్లో 44 శాతం ఫలితాలు సాధించినట్లు గురుకుల విద్యాలయ ప్రధాన ఆచార్యులు రఘురాం నాయుడు తెలిపారు. ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 911 మార్కుల తో శంక బత్తుల జస్వంత్ సత్తా చాటగా, బైపీసీ విభాగంలో జంగపు అఖిల్ 865 మార్కులతో ప్రతిభ కనపరిచాడు. ప్రథమ సంవత్సర ఫలితాల్లో కుప్పిలి కిరణ్ కుమార్ 470 మార్కులకు గాను 414 మార్కులతో ప్రథమ శ్రేణిలో నిలవగా, బైపీసీ విభాగంలో కెల్ల నాని 300 మార్కులతో ప్రతిభ కనపరిచాడు. ఫలితాలు ఆశాజనకంగా ఉండడంతో గురుకుల విద్యాలయ ప్రధాన ఆచార్యులు రఘురాం నాయుడు, అధ్యాపక సిబ్బంది హర్షాతిరేఖాలను వ్యక్తం చేస్తున్నారు.

## బాడంగిలో గడ్డివాము దగ్ధం



**బాడంగి, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:** బాడంగి గ్రామంలో స్వామి కళ్యాణ మండపం సమీపంలో శనివారం టి. అప్పల స్వామికి చెందిన గడ్డి వాము దగ్ధమైంది సకాలంలో అగ్నిమాపక అధికారి రామ సూర్యారావు మరియు సిబ్బందితో కలిసి అగ్నిమాపక శకటం సంఘటన స్థలమునకు సకాలంలో చేరుకొని మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది సుమారుగా 10 వేల రూపాయలు ఆస్తి నష్టం వాటిలినట్లు అగ్నిమాపక అధికారి రామ సూర్యారావు తెలిపారు.

## చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**సీతానగరం,ఏప్రిల్12 మేజర్ న్యూస్:** చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. బుడ్డిపేట గ్రామంలో టీకా కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు.టీకా అర్హుల జాబితాను పరిశీలించి షెడ్యూల్ ప్రకారం సకాలంలో టీకాలు వేయడం జరుగుతుందా అని పిల్లల వయస్సు తేదీలను గమనించారు.వివరాలు స్పష్టంగా ఉండాలన్నారు. వ్యాక్సిన్ వయల్స్, వివిఎం,ఏఇఎఫ్ఐ కిట్ ను తనిఖీ చేశారు.టీకా వేసిన వివరాలను యూవిన్,ఆర్సిహెచ్ పోర్టల్స్ లో వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు.అనంతరం పిల్లల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతీ నెలా పిల్లల బరువు ఎత్తు నివేదికలు ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు.ఐరన్ సిరప్ ను వారానికి రెండు సార్లు ఒక ఎంఎల్ చొప్పున తప్పనిసరిగా వేయించాలన్నారు.సామ్,మామ్ పిల్లలను గుర్తిస్తే ఎన్ఆర్సి లో చేర్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.వేసవి రీత్యా పిల్లలు డీహైడ్రేషన్ కు గురికాకుండా సిబ్బంది,తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని,ఎప్పటికపుడు నీరు త్రాగించాలని సూచించారు. ఓఆర్ఎస్ లభ్యతపై పరిశీలించారు.వైద్య,అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పిల్లల ఆరోగ్యాన్ని తరచుగా పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పి.సింహాచలం,ఎంఎల్.హెచ్.పి సంధ్య,అంగన్వాడీ సిబ్బంది సుజాత తదితరులు ఉన్నారు.

## వినతుల పరిష్కారంలో ముందు వరుసలో ఎమ్మెల్యే విజయ్‌చంద్ర



**పార్వతీపురం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ద్యేయంగా పనిచేస్తుందని అన్నారు. పార్వతిపురం నియోజవర్గంలో ఉన్న ప్రజలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వాళ్లు విన్నవించిన ప్రతి సమస్యను తక్షణ పురస్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి



**పార్వతీపురం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ :** ఈనెల వచ్చే 14వ తేదీన సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను పురష్కరించుకొని పార్వతీపురం స్థానిక మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా మహనీయుని వేడుకలు నిర్వహించనున్న సందర్భంగా నియోజకవర్గం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరితో కలిసి పార్వతీపురం ప్రధాన రహదారి 13వ వార్డు ఇందిరా నగర్ కాలనీ రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 10:30 గంటల సమయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించడం జరుగును.కావున నియోజకవర్గ పరిధిలో గల మూడు మండలాలు పురపాలక సంఘం వైసిపి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కూడా అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పిలుపు నిచ్చారు.

## ఇప్పలపోలమ్మ తల్లి పండుగను విజయవంతంగా చేద్దాం



**పార్వతీపురం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ :** పార్వతీపురంలో త్వరలో నిర్వహించనున్న ఇప్పల పోలమ్మ తల్లి గ్రామ దేవత పండుగను అందరూ కలసికట్టుగా ఎంతో విజయవంతంగా నిర్వహించేందుకు రైతులు ,వర్తకులు , స్థానికులు అందరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కోరారు. శనివారం ఆ గ్రామ దేవత ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయచంద్రను కలుసుకొని ఆ పండుగ నిర్వహణ పై చర్చించారు. ముందెన్నడూ ఎవ్వరూ చేయని విధంగా ఈ పండుగను ప్రశాంత వాతావరణంలో ఎంతో విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలంతా సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఆ తల్లి ఆశీస్సులు అందరికీ ఉంటాయని, ఇదే స్ఫూర్తితో పండుగను జరిపించేందుకు తాను ముందు నిలబడతానని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 464 మార్కులు సాధించిన పల్లవి



**గరుగుబిల్లి,ఏప్రిల్ 12,మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో మండల పరిధిలోని నాగూరు గ్రామానికి చెందిన రిట్ట పల్లవి 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి చక్కని ప్రతిభ కనబరిచింది. నాగూరు గ్రామానికి చెందిన పల్లవి విజయనగరంలోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. ఈమేరకు ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీ డియట్ ఫలితాలలో రిట్ట పల్లవి 464 మార్కులు సాధించడం పట్ల కళాశాల సిబ్బందితోపాటు రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు, తదితరులు అభినం దించారు.




# ఇంటర్మీడియట్ ఫలితాల్లో పార్వతీపురం ప్రభంజనం



- **సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు**
- **రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ స్థాన లో నిలిచిన జిల్లా**
- **ప్రథమ సంవత్సరంలో 70%, ద్వితీయ సంవత్సరంలో 81% ఉత్తీర్ణత**

**పార్వతీపురం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ :** మూడేళ్ల క్రితం ఏర్పడిన పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యా పరిమళాలు విరబూస్తున్నాయి. విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అనూహ్య ఫలితాలు నమోదయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలోనూ 70%, ద్వితీయ సంవత్సరంలో 81% ఫలితాలు నమోదు కావటమే ఇందుకు తార్కాణం. 26 జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాల్లో, పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ స్థానంలో నిలదొక్కుకుంది. మునుపటి ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో ఉండగా, గత ఏడాది ఇంటర్మీడియట్ ఒకేషనల్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన విషయం విధితమే. శనివారం విడుదలైన పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు తమ సత్తా నిరూపించాయి. వీటిలో మన్యం జిల్లాలో ఉన్న 14 ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో రికార్డు స్థాయిలో ఫలితాలు నమోదు అయ్యాయి. మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో జిల్లాలో అన్ని యాజమాన్యాల పరిధిలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల నుండి ప్రథమ సంవత్సరంకుగాను 8315 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 6582 మంది ఉత్తీర్ణులయ్యారు. 79% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరంకుగాను ఎనిమిది,8,318 మంది విద్యార్థులు హాజరవ్వగా, 7,065 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 84.9% ఉత్తీర్ణత నమోదయింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి జిల్లాలో సాధించిన ఈ ఉత్తీర్ణత, రాష్ట్రస్థాయిలో గణాంకాల పరంగా 6వ స్థానంలో,7వ స్థానంలోనూ నిలిచాయి.

**వివిధ యాజమాన్యాల పరిధిలో కళాశాలల ఉత్తీర్ణత శాతాలు ఇలా..**

ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రథమ సంవత్సరానికి గాను 1937 మంది విద్యార్థులు హాజరు కాగా, 1349 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 70 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 1605 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 1294 మంది ఉత్తీర్ణులయ్యారు. 81% ఉత్తీర్ణత నమోదయింది. రాష్ట్రస్థాయి గణాంకాలతో పోల్చితే ప్రభుత్వ జూనియర్ కళాశాలల పరంగా, ఇవే అత్యధిక%శీ%. హై స్కూల్ ప్లస్ నుండి ప్రథమ సంవత్సరంలో 70 మంది విద్యార్థ హాజరు కాగా 54 మంది ఉత్తీర్ణులయ్యారు. 71.7% ఉత్తీర్ణత నమోదయింది. కేజీబీవీ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 295 మంది విద్యార్థులు హాజరు కాగా, 276 మంది ఉత్తీర్ణుల య్యారు. 93.5% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 244 మంది పరీక్షలు హాజరు కాగా, 237 మంది ఉత్తీర్ణులయ్యారు. 97.1% ఉత్తీర్ణత నమోద యింది. ఏపీ మోడల్ జూనియర్ కళాశాలలో ల్లో ప్రథమ సంవత్సరం నుండి 345 మంది హాజరు కాగా, 284 మంది ఉత్తీర్ణులయ్యారు. 82.3% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం సంబంధించి 227 మంది హాజరు కాగా, 209 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 92 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 286 మంది విద్యార్థులు హాజరు కాగా 264 మంది ఉత్తీర్ణులయ్యారు. 92.3% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం నుండి 220 మంది విద్యార్థులు హాజరుకాగా, వీరిలో 212 మంది ఉత్తీర్ణులయ్యారు. 96.3% ఉత్తీర్ణత నమోదయింది. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలల్లో, ప్రథమ సంవత్సరం నుండి 947 మంది హాజరు కాగా, 920 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 97.1% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం నుండి 941 మంది విద్యార్థులు హాజరు కాగా, వీరిలో 930 మంది ఉత్తీర్ణులయ్యారు.98.8% ఉత్తీర్ణత నమోదయింది. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 1987 మంది విద్యార్థులు హాజరు కాగా 1372 మంది ఉత్తీర్ణులయ్యారు. 69% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 2098 మంది విద్యార్థుల పరీక్షలకు హాజరు 1727 మంది ఉత్తీర్ణులయ్యారు. 82.3% ఉత్తీర్ణత నమోదయింది.

**ఒకేషనల్ విభాగంలో ఉత్తీర్ణత శాతం ఇలా...**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ జూనియర్ కళాశాలలు, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ అనైడెడ్ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరానికి సంబంధించి 2,448 మంది విద్యార్థులు హాజరు కాగా, 2,063 మంది ఉత్తీర్ణులయ్యారు.84.2% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 2,564 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 2,218 మంది ఉత్తీర్ణులయ్యారు. 86.5 % ఉత్తీర్ణత నమోదయింది. ఇదిలా ఉండగా.. సెకండ్ ఇయర్ పరీక్షలకు ప్రైవేట్ గా వివిధ యాజమాన్యాల జూనియర్ కళాశాల నుండి 294 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 163 మంది ఉత్తీర్ణులయ్యారు. 55.4% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సులకు ప్రైవేట్ గా 125 మంది హాజరు కాగా, వీరిలో 75 మంది ఉత్తీర్ణులయ్యారు. 60 శాతం ఉత్తీర్ణత నమోదయింది.

# చెముడులో సర్వే తీరుని పరిశీలించిన రాష్ట్ర సర్ప్ అదనపు సీఈవో

**మక్కువ, ఏప్రిల్ 12, (మేజర్ న్యూస్) :** మండలంలో చెముడు గ్రామంలో జరుగుతున్న సర్వే తీరని రాష్ట్ర సర్ఫ్ సీఈవో అదనపు సీఈవో కె శ్రీ రాములునాయుడు తో పాటు మన్యం జిల్లా డిఆర్డిఏ పిడి సుధారాణి శనివారం పరిశీలించారు. మహిళ సంఘాల వార్షిక అప్పులు మరియు జీవన ఉపాధిల పై సర్వే నిర్వహించారు. వార్షిక అప్పులు, జీవనోపాదులు ప్రణాళికలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. రాష్ట్రంలో 1.50 వేలు మంది ఎన్యూమీటర్ లను ఏర్పాటు చేసి సర్వే నిర్వహిస్తున్నట్టు అదనపు సీఈఓ తెలిపారు. ఈ సర్వే జరుగుతున్న తీరును రాష్ట్ర సర్ప్ అదనపు సీఈఓ కె శ్రీరాములునాయుడు గ్రామ సంఘం పరిధిలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు సభ్యులు ఒక గ్రూపు గా ఏర్పడి ఆదాయం వచ్చే ఆక్టివిటీ నిర్వహిస్తే, అధిక ఆదాయం వస్తుందని, ఆ విధంగా ఆలోచన చెయ్యాలని తెలిపారు. ప్రస్తుతం స్త్రీ నిధి పథకంలో తీసుకొన్న రుణాలకు రూ 0.90 శాతం వడ్డీ పడగా, ఆ వడ్డీని 0.70 శాతానికి తగ్గించడానికి ప్రణాళికులు సిద్ధం చేస్తున్నామని, ఎక్కువ మంది సబ్యులు స్త్రీ నిధి పథకంలో అప్పులు తీసుకోవాలని, అలాగే మహిళా సంఘాలు సభ్యులు పొదుపు నుండి కూడా అప్పులు తీసుకొని, సంఘం ఆదాయం పెంచాలని కోరారు. గతంలో తీసుకొన్న అప్పులు ఏ



జీవనోపాధి కోసం వినియోగించారని సభ్యులను అడిగి తెలుసుకుని సంతృప్తి రక్తం చేశారు. ఈ సమావేశంలో మన్యం జిల్లా డిఆర్డిఏ పీడీ సుధారాణి, ఇన్ చార్జి ఏసి శివున్నాయుడు, సిసిలు పి. రామకృష్ణ రావు, కె. భాస్కరరావు పాల్గొన్నారు.

# సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**గుమ్మలక్ష్మీ పురం, ఏప్రిల్ 12 (మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ పరీక్షల్లో గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన పలువురు విద్యార్థులు తమ సత్తాను చాటుకున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ పువ్వల శశి రేఖ 940/1000 సాధించింది. అలాగే పాలక లక్ష్మి ప్రసన్న 932/1000, ప్రథమ సంవత్సర విద్యార్థిని తోయక లిఖిత 399/500తో మంచి ప్రతిభ కనబరిచారు. అలాగే 91% విద్యార్థులు పాస్ మర్క్స్ నిలవడం జరిగిందని సంబంధిత జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు. ఈ మేరకు పై విద్యార్థులకు కళాశాల అధ్యాపకులు మండల ప్రజలు తల్లిదండ్రులు అభినందనలు వ్యక్తం చేశారు.





# అన్ని వసతులతో సర్కార్ బడులు

**చీపురుపల్లి ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ :** సర్కార్ బడుల్లోఅన్ని రకాల వసతులు ఉన్నాయంటు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది గ్రామాల వారిగా పర్యటిస్తూ చేస్తున్న ప్రచారం చూపరులను ఆకట్టుకుంటుంది. ప్రభుత్వ పాఠశాలలోనే చేరి విద్యార్థులు వారి ఉన్నత భవిష్యత్తుకు బాటలను వేసుకోవాలని విద్యార్థులు చేస్తున్న వినూత్న ప్రచారం విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఆకట్టుకోవడం విశేషం. చీపురుపల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధాన ఉపాధ్యాయులు కె చంద్రశేఖర్ కుమార్ తో పాటు పాఠశాలలో విద్యాబోధనలు అందజేస్తున్న పలువు ఉపాధ్యాయులు కూడా గ్రామాల వారీగా పర్యటించి 5వ తరగతి పాసైన విద్యార్థులు ఆరువ తరగతి నుండి తమ పాఠశాలలో ప్రవేశాన్ని పొంది ప్రభుత్వం మంజూరు చేస్తున్న పలు రకాల వసతులను సద్వినియోగం చేసుకోవాలని చేస్తున్నారు. సెలవు దినాల్లో సైతం విద్యార్థులను ప్రోత్సహించుట కొరకు ఉపాధ్యాయులు పాఠశాల వారీగా పర్యటించి చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించుటకు కృషి చేస్తున్నారు. శనివారం మండలంలో పలు పాఠశాలలు పర్యటించి ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేట్ విద్యా సంస్థల కంటే ప్రత్యేకించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు స్కౌట్, ఎన్ సీ సీ



యూనిట్ గల పాఠశాలని, ఈ పాఠశాలలో చదువుకున్న పలువురు విద్యార్థులు నేవీ, అగ్నివీర్ ఉద్యోగాలకు కూడా ఎంపికయ్యారని వివరిస్తున్నారు. ఎన్ సీ సీ కోట ద్వారా త్రిబుల్ ఐటీ పాలిటెక్నిక్ లో అవకాశాలను సాధించుకున్నారని, పాఠశాలలో చేరడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్రీడలకు సంబంధించి పాఠశాల ద్వారా ఎంతో మంది క్రీడాకారులు తగిన గుర్తింపును తీసుకొచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించినట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేస్తున్నామని హెచ్ఎం వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీ సీ అధికారి మామిడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఆర్ చిట్టి బాబు, వై మురళి, ఎం కృష్ణారావు, ఎస్ రమేష్, కె.వి.ఆర్ మూర్తి, ఆర్ రాము నాయుడు, పి ఈ టి లు స్వరూప్, కాపరోతు మురళీధర్ రావు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గోమరణాలపై వైసీపీ తప్పుడు ప్రచారం

**చీపురుపల్లి ఏప్రిల్ 12 మేజర్ న్యూస్:** గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన శనివారం మాట్లాడారు. గోశాలలో వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయని, ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందని చెప్పారు. ఇప్పుడు గడిచిన మూడు నెలల్లో వృద్ధాప్యం, వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవులు మృత్యువాత పడ్డాయని తెలిపారు. కరుణాకర రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదని ఎక్కడివో ఎప్పటివో వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వివరించారు. గోసంరక్షణ శాలపై తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతోపాటు గోవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్రమం తప్పకుండా సమీక్షిస్తోందని చెప్పారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేయడం భావ్యం కాదన్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షిస్తుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారని నాగార్జున తెలిపారు. గోశాలను గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతిరోజూ శుభ్రపరచడం, బ్లీచింగ్ చేయడం జరుగుతుందన్నారు. గోశాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఇక్కడ పరిశుభ్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. చనిపోయిన ఆవులకు పోస్టుమార్టం చేయడం లేదంటూ అర్ధరహిత విమర్శలు చేస్తున్నారన్నారు. సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదన్నారు. ఏదైనా ప్రమాదంతోగానీ, అనుమానాస్పదంతో జరిగితే తప్పనిసరిగా పోస్టుమార్టం చేస్తారని తెలిపారు. జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.



## గర్భాం ఆదర్శ పాఠశాలలో ఆణిముత్యాలు తనూజకు 987, పవిత్రకు 981మార్కులు..!

**మెరకముడిదాం ఏప్రిల్ 12 మేజర్ న్యూస్:** గర్భాం మోడల్ స్కూల్ విద్యార్థినిలు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను చాటారు. తాడ్డి.తనూజ ఇంటర్మీడియట్ సెకండియర్ బైపీసీలో 987 మార్కుల సాధించి టాపర్ నిలిచి ఆదర్శ పాఠశాల కి ఆదర్శంగా నిలిచారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఎంపీసీ గ్రూపులోఏ.పవిత్ర 981 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది. ఈ ఏడాది మోడల్ స్కూల్ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరైన ప్రథమ సంవత్సరం విద్యార్థులు 108 మందికి కి 100 మంది ఉత్తీర్ణులై 92.59 శాతం తోనూ, ద్వితీయ సంవత్సరం 89 మంది విద్యార్థులు హాజరు కాగా 86 మంది ఉత్తీర్ణులై 96.67 శాతం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ ఒక ప్రకటనలో తెలియజేశారు. కాగా ఆదర్శ పాఠశాలలో మరి కొంతమంది విద్యార్థులు కూడా ఉత్తమ ప్రతిభను కనపరిచారు. ఇంటర్ లో ప్రథమ సంవత్సరము సీఈసీ లో పి. కుసుమ కుమారి 430 మార్కులు బి. అరుణ సెకండ్ సీఈసీ లో 902 మార్కులు, ప్రథమ సంవత్సరం సీఏసీలో 430 మార్కులు, అలాగే ఎంపీసీ ప్రథమ సంవత్సరం వి. భాగ్యలక్ష్మి జి. పావనిలో 433 మార్కులు చొప్పున సాధించగా, బైపిసి ప్రథమ సంవత్సరంలో వై.వైష్ణవి 429 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచి ఆదర్శ పాఠశాలకు మంచి గుర్తింపును తెచ్చారు..ఇదిలా ఉండగా మెరకముడిదాం కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 15 మంది హాజరు కాగా 15 మంది ఉత్తీర్ణులైనారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరంలో 14 మందికి గాను 12 మంది ఉత్తీర్ణులై 86% సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గౌస్యా బేగం తెలియజేశారు. ఆహ్లాదకరమైన వాతావరణం, చక్కటి ఆట స్థలం విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక తరగతుల నిర్వహణతో ఉత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేసిన గర్భాం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణకు, అలాగే కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ గౌస్య బేగం కు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డును పునరుద్ధరించి

# పథకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

### :భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి.నర్సింహారావు




శ్రీకాకుళం, ఏప్రిల్ 11, మేజర్ న్యూస్:భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డును పునరుద్ధరించి పథకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి.నర్సింహారావు పిలుపునిచ్చారు. శనివారంఏపి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటి సమావేశము సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఏపి బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం. హరనాధరావు, గౌరధ్యక్షులు యం. ఆదినారాయణమూర్తి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్ క్లయిమ్స్ పరిష్కరిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన కూటమి నేతలు ప్రభుత్వం ఏర్పడి 10నెలలైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అమలుచేయడానికి పూనుకోకపోవడం కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరిని తేటతెల్లంచేస్తుందని విమర్శించారు. కార్మికవర్గాన్ని నమ్మించి మోసగించటం పాలకులకు పరిపాటిగా మారిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు కాకుండా తీసుకొచ్చిన మెమో 1214ను నేటికి రద్దుచేయలేదని అన్నారు. బిల్డింగ్ సంక్షేమబోర్డును పునర్దరించి గత ఐదు సంవత్సరాలుగా జిల్లాల్లో లేబర్ కార్యాలయాలలో మంజూరు చేసి నగదు రాకుండా ఆపేసిన క్లయిమ్స్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రతి నిర్మాణ కార్మికుడికి ఇల్లు కట్టుకోవడానికి బ్యాంకు లోన్ ఇవ్వాలని, నిర్మాణ రంగంలో కీలకంగా వాడే ముడి సరుకుల ధరలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తదితర డిమాండ్లతో భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో తహసిల్దార్,జిల్లా కలెక్టర్ మంత్రులకి,ముఖ్యమంత్రిగారికి దృష్టికి తీసుకెళ్లినా కార్మికులగురించి మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు.భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుంచి కార్మికులు మృతికి%ఎ% తెలంగాణాలో 6లక్షలు,కర్నాటక 10లక్షలు అమలు చేస్తున్నారని అన్నారు.కేరళ లో వెల్ఫేర్ బోర్డు నుంచి పెన్షన్ కోసం 350కోట్లు ఖర్చు చేస్తున్నారని,కాయిర్ వెల్ఫేర్ బోర్డు నుంచి బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు కు ప్రభుత్వం హామీ ఉండి అప్పు ఇప్పించిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 4300కోట్లు నిధులు ఉన్నాయని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చెప్పారని అయినా ఒక్క రూపాయి ఖర్చు చేయడం లేదని అన్నారుబిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు నుంచి సంక్షేమ పథకాలు నిలిపుదల చేయాలని గత ప్రభుత్వం ఇచ్చిన 1214 మెమో ఈ ప్రభుత్వం కూడా రద్దు చేయలేదని అన్నారు.అన్ని కార్మిక సంక్షేమ బోర్డులు రద్దు చేయాలని కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఈ నిర్ణయంను వైయస్సార్సిపీ ప్రభుత్వం అమలుకు సిద్ధం చేయించింది.కూటమి ప్రభుత్వం అదే విధానం అమలు చేస్తుందని అన్నారు.మే 20న యావత్ కార్మికవర్గం సమ్మె చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుకు మద్దతుగా భవన నిర్మాణ కార్మికులు పనులు బంద్ చేసి నిరసనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో 30 లక్షల మంది ఉన్న నిర్మాణ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం తీరుకు నిరసనగా భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 24వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న ధర్నాలో జిల్లాలోని అన్ని మండలాలలోని నిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమవేశంలో వివిధ మండలాల నుంచి నాయకులు లక్ష్మణరావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గాయక శిఖామణి ఆనంద్

### - విగ్రహావిష్కరణ చేసిన శ్రీకాకుళం టీడీపీ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు స్వాతి శంకర్



శ్రీకాకుళం, ఏప్రిల్12, మేజర్ న్యూస్-

బాపూజీ కళా మందిర్ ప్రాంగణంలో సుమధుర గాయకులు గేదెల ఆనంద్ విగ్రహావిష్కరణ శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ సతీమణి, శ్రీకాకుళం టీడీపీ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు స్వాతి శంకర్ చేశారు. సంగీత ప్రియులకు స్వరమాధురి ద్వారా సుమధుర సంగీత రసాస్వాదన చేయించిన గాయక శిఖామణి శ్రీకాకుళం జిల్లా వాసి గేదెల ఆనంద్ విశ్వవ్యాప్తంగా 8,500 గాన ప్రదర్శనలు ఇచ్చి అందరి ఆదరాభిమానాలు పొందారు. ఐదు సినిమాలకు సంగీత దర్శకత్వం వహించారు. 300కి పైగా చలన చిత్రాలలో పాటలు పాడి శభాష్ అనిపించుకున్న సుమధుర స్వర ఝరి గేదెల ఆనంద్ జిల్లాలో హిరమండలం మండలం తులగాం గ్రామంలో 1944లో జన్మించారు. జిబిఏ స్వరమాధురి అధ్యక్షులు జగన్మోహన్‌రావు, నిక్కు అప్పన్న, మండా వెంకట కామేశ్వరరావు, కేఎల్ఎన్ మూర్తి, ఆనంద్ సోదరులు వీర్రాజు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆనంద్ విగ్రహ శిల్పి దివిలి హేమచంద్రను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు శంకర్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు ఎంతో పేరు తెచ్చిన ఆనంద గారి విగ్రహం ఘంటసాల, బాలు విగ్రహాల పక్కన పెట్టడం ముదావమని ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను పేరుపేరునా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసపు జోగి నాయుడు, ఆనంద్ కుటుంబ సభ్యులు తూర్పుకాపు సంఘ సభ్యులు పెద్ద ఎత్తున ఆనంద్ అభిమానులు పాల్గొన్నారు

## వార్డుల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు

### -శంకుస్థాపనలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత



ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు పూజారిపేటలో రూ. 22.50 లక్షల నిధులతో నిర్మించనున్న కాలువల నిర్మాణాల పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో, కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వార్డులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సిసి రోడ్లు, మురుగు కాలువలు లేని ప్రాంతాలను గుర్తించి సత్వరమే నిర్మాణాలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో నానా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపతి రావు మురళి, కాంట్రాక్టర్ కూన ఆంజనేయులు, టిడిపి నాయకులు బాగాది భాస్కరరావు, ఎన్ని శ్రీదేవి, చిగురుపల్లి చిన్ను, తిరుపతిరావు, బివి రమణమూర్తి, సనపల కొండయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం

ఆమదాలవలస, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్

ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించడంతో పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల కృషితో విజయం సాధించినట్లు చెబుతున్నారు. ఇంటర్ ఫలితాలు వెల్లడి కావడంతో ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో జి.మౌనిక 436/470, బైపీసీలో కె.నక్షత్ర 422/440, హెచ్ఈసీలో కె.రాజేశ్వరరావు 381/500, సీఈ సీలో వి.వెంకటేష్ 335/500 మార్కులు సాధించారు. ఒకేషనల్ విభాగంలో ప్రథమ సంవత్సరంలో ఎం అండ్ ఎటీ జి.చరణ్ 440/500, ఫిషరీస్ ఎ.అస్మిత 483/500, ఎం పి హెచ్ డబ్ల్యు బి.మానస 467/500, ఎం ఎల్ టి ఎన్.సోనియా 473/500, ఏ అండ్ టి ఎం.రూపవతి 473/500 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ డి.బాలాజీ 966/1000, బైపీసీ తాన్ని.పూర్ణ 976/1000, హెచ్ఈసి పి.వనజ 853/1000, సీఈసీ జి. భవాని 725/1000, ఒకేషనల్ విభాగం ద్వితీయ సంవత్సరంలో ఎం అండ్ ఏటి సింధు భైరవి 951/1000, ఫిషరీస్ కె.సాయి 953/1000, ఎంపీహెచ్డబ్ల్యూ డి.స్వప్న 989/1000, ఎం ఎల్ టి పి.భార్గవి 950/1000, ఏ అండ్ టి డి.మీనాక్షి 943/1000 మార్కులు సాధించినట్లు కళాశాల బృందం తెలియజేసింది.

### కొత్తూరు జూనియర్ కళాశాలలో పెరిగిన ఉత్తీర్ణత.





కొత్తూరు ఏప్రిల్ 12(మేజర్ న్యూస్) కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలల్లో 80శాతం ఉత్తీర్ణత సాధించింది. గత ఏడాది కంటె పది శాతం ఎక్కువ సాధించింది. ఇంటర్ సెకెండ్ ఇయర్ బైపిసి కి చెందిన కరక అక్షయ అనే విద్యార్థిని 963 మార్కులు సాధించి కళాశాలకు టాపర్ గా నిలిచింది. ఓ ఎ యస్ కు చెందిన కోడూరు శ్రీహరి 950 మార్కులు సాధించి కళాశాలకు ద్వితీయ స్థానం సాధించాడు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి కి చెందిన కోమానాపల్లి సరిత 950 మార్కులతో తృతీయ స్థానం లో నిలిచింది. 105 మందీ ద్వితీయ సంవత్సరం విధ్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 84 మంది ఉత్తీర్ణు లై 80 శాతం నమోదు చేసింది. అదేవిధంగా మొదటి సంవత్సరం నుండి 147 మంది పరీక్షలకు హాజరు కాగా 41శాతం తో 60 మంది విధ్యార్థులు పాసయ్యారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కంటె మొదటి సంవత్సరం విద్యార్థులు 39 శాతం తక్కువ ఉత్తీర్ణత సాధించారు. ఎనభై శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ బి రవికుమార్, లెక్చరర్లు, సిబ్బంది అభినందించారు.

## అప్ షోర్ నిర్వాసితులకు ఆదుకుంటాం

### ఎమ్మెల్యే ఎంజీఆర్



మెలియాపుట్టి. ఏప్రిల్ 12. మేజర్ న్యూస్ అఫ్సోర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి , నిర్వాసితులకు ఆదుకుం టామని,అలాగే సాగునీరు త్రాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. శనివారం రేగులపాడు వద్ద వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ తో కలిసి ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులు పరిశీలించి, పనులు పున:ప్రారంభం పై సమీక్షా సమావేశం లో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అఫ్సోర్ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి రైతులను,నిర్వాసితులను గాలికి వదిలివేయడంతో మరలా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే నిధులు కేటాయించి ప్రాజెక్టును పున:ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దక్కుతుందని అన్నారు అలాగే సాగునీటి ప్రాజెక్టులను నిర్మించాలన్న రైతులను ఆదుకోవాలన్నా తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే కొనియాడారు,.అదేవిధంగా అప్ షోర్ నిర్వాసితుల గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో రెవెన్యూ , ఇరిగేషన్ అధికారులు , కూటమి నాయకులు ,నిర్వాసిత గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీకాకుళం జిల్లా రగ్బీ ప్రయాణం

టెక్కలి మేజర్ న్యూస్:12

అనంతపురంలో ఈ నెల 14,15,16 వరకు జరిగే మెన్ అండ్ ఉమెన్ రగ్బీ పోటీలకు శ్రీకాకుళం జిల్లా రగ్బీ జట్టు ప్రయాణం అవుతున్నారు. జిల్లా రగ్బీ జట్టు కు క్రీడా దుస్తులు దంకన రామకృష్ణ బహుకరించి జట్టు విజయం సాధించాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రగ్బీ అధ్యక్షులు దొంకన రామకృష్ణ,సెక్రెటరీ పొన్నాడ పారతీశం, వ్యాయామ ఉపాధ్యాయులు బాడాన నారాయణరావు,జనార్దన్ రావు,కేకే రామిరెడ్డి,లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డిపో సీజ్



పలాస,ఏప్రిల్ 12,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ మున్సిపల్ పరిధిలోని 14 వార్డు లో ఉన్న పెంట రామరాజు అనే రేషన్ డిపోను పలాస రెవెన్యూ అధికారులు శనివారం సీజ్ చేశారు.వివరాలకు వెళ్తే పెంట రామరాజు అనే రేషన్ డిపో డీలరు రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేసే క్రమంలో ప్రతి 10 కిలోలకు తూకం లో ఒక కిలో తక్కువగా ఇస్తుండడంతో లబ్ధిదారులు రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారు.రెవెన్యూ అధికారులు కూడా డీలర్ రామరాజు కు హెచ్చరించినప్పటికీ ఆయన పద్ధతి మారకపోవడంతో శనివారం పలాస డిప్యూటీ తహశీల్దార్ మురళీధర్, ఆర్ ఐ ఖగేష్ నాయుడు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి తూకం తేడాలను గుర్తించారు.ఈ సందర్భంగా డిటీ మురళీధర్ మాట్లాడుతూ తూకం లో తేడా విషయమై రామరాజు కు వివరణ కోరగా ఆయన పొంతన లేని సమాధానం చెబుతున్నాడని,డిపోను సీజ్ చేసి ఉన్నత అధికారులకు నివేదిక పంపడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

### వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్: ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. టెక్కలి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలు మంత్రికి విన్నవించుకోగా సంబంధిత అధికారులతో మాట్లాడి వీలున్నంత త్వరగా ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రధానంగా నూతన నివాసాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, రహదారులు మంజూరు చేయాలని ప్రజలు కోరారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిధులు ఉన్నాయని, ఇప్పటికే నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నూతన పనులు కొసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాగా ఇటీవల సంతబొమ్మాళి మండలం లక్కీవలస పంచాయతీ గెద్దలపాడు గ్రామానికి చెందిన మత్స్యకారులు సముద్ర తీరంలో లంగరు వేసిన మర పడవ ధ్వంసం కావడంతో ఆ పడవకు నష్టపరిహారం అందజేయాలని మత్స్యకారులు మంత్రి అచ్చెన్నాయుడుకు వినతి పత్రం అందజేశారు. నష్టపోయిన మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పరిహారం అందించేందుకు కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

# సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

**ఆఫ్షోర్ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కృషి.**

**ప్రతి నిర్వాసితుడికి న్యాయం**

**మంత్రి అచ్చెన్నాయుడు హామీ**

**రేగులపాడు లో మంత్రి, పలాస ఎమ్మెల్యే,కలెక్టర్ పర్యటన.**



పలాస,ఏప్రిల్ 12,మేజర్ న్యూస్.

సమస్యలకు శాశ్వత పరిష్కారమే తమ ప్రభుత్వ లక్ష్యమని,ఆఫ్షోర్ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు శతవిధాల కృషి చేస్తున్నామని, ప్రతి నిర్వాసితునికి న్యాయం చేయాలన్నదే తమ అభిమతం అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.పలాస కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు ఇటు ఉద్దానం,అటు టెక్కలి ప్రాంత ప్రజలకు నీటి సమస్య పరిష్కారానికి ఆఫ్షోర్ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం వేగవంతం చేస్తోంది.ఈ దిశగా శని వారం రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వ హించారు.నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించిన అనంతరం రేగులపాడు వద్ద రైతులతో జరిపిన బహిరంగ సభలో పలు కీలక ప్రకటనలు చేశారు.

**సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం..**

ప్రాజెక్టు కోసం ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న 2481ఎకరాల భూమికి అందరికీ పూర్తి స్థాయి నష్టపరిహారం అందించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ పరిధిలోకి వచ్చిన గ్రామాల్లో ప్యాకేజీ మంజూరు కాలేకపోయిన 130 మందికి త్వరలో పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే ఇళ్ల స్థలాలు లేని 11 మందికి త్వరలో పట్టాలు అందజేయనున్నట్టు తెలిపారు.

**ప్రతిసూచనకు స్పందన ప్రజా సమస్యలపై చొరవ..**

గ్రామస్తులు వెలిబుచ్చిన ప్రతీ సమస్యపై స్పందించిన మంత్రి,సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.సవర చీపురు పల్లిలోని 14 ఎకరాలకు సంబంధించిన పరి హారం,డబుల్ పేమెంట్లు,డి-పట్టాలకు సంబం ధించి చెల్లిం పుల పై సమీక్ష నిర్వహించి తక్షణ నిర్ణయాలు తీసు కుంటామన్నారు. దేవాదాయ భూములకు కూడా పరిహారం విషయాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**పనులు వేగవంతం :**

ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించిన మంత్రి,వచ్చే మూడు నెలల్లో ఏడున్నర లక్షల మీటర్లు,ఏడాదిలో 17 లక్షల క్యూబిక్ మీటర్ల వర్క్ పూర్తయ్యేలా చర్యలు తీసకుంటామని తెలిపారు.బిల్లుల క్లియరెన్స్ విషయమై స్వయంగా బాధ్యత తీసుకుంటానని చెప్పారు.

**ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో మౌలిక వసతులు..**

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హామీ..రేగులపాడు గ్రామస్థులు ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక వసతుల కొరతను ప్రస్తావించగా,కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పందిస్తూ రెండు, అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.ఇళ్ల పట్టాల కోసం అప్పట్లో విధించిన 5 లక్షల నిబంధన వల్ల దర ఖాస్తు చేయలేని వారిని గుర్తించి,వారికి స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఉద్యోగ అవకాశాల హామీ..చర్యలకు శ్రీకారం..**

నిర్వాసిత గ్రామాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తామని కలెక్టర్ ప్రకటించారు.అలాగే ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి నిర్వాసితులకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించేందుకు కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ పర్యటనలో పలాస,పాతపట్నం గోవిందరావు,జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్,టెక్కలి,పలాస ఆర్డీఓలు కృష్ణమూర్తి,వెంకటేష్ తోపాటు పలువురు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు

## షిరిడి సాయి మందిరం భజన సేవ సంఘం నూతన కార్యవర్గం



నరసన్నపేట ఏప్రిల్ 12 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణంలోని సాయి నగర్ కలివ రపుపేట దరి ఉన్న శ్రీ షిరిడి సాయి మందిరం ఆవరణలో శ్రీ షిరిడి సాయి మందిరం భజన సేవా సంఘం నూతన కార్యవర్గకమిటీ (రిజిస్టర్ నెంబర్ 55/2025) ఎన్నిక నిర్వహించారు. ఈ కమిటీ అధ్యక్షులుగా గొండు స్వామి బాబు, కార్యదర్శిగా బోయిన ఆనందరావు, కోశాధికారిగా ఇప్పిలి రంగారావు, ఉపాధ్యక్షులుగా కొండేటి పాపారావు, వెలమల భాస్కరరావు, సహాయ కార్యదర్శిలుగా అంపలాం వసంత కుమార్ వారణాసి నాగేంద్ర, ఆత్మీయ ఆదర్శ గౌరవ అధ్యక్షులుగా పొట్నూరు నీలం, గౌరవ అధ్యక్షులుగా కలివరపు శంకరరావు, కార్యవర్గ సభ్యులుగా వమరవెల్లి రమణ, గురుగు రాంజీ, పొన్నాన చిన్నారావు, తామాడ ఆనందరావు, తంగుడు ప్రసాద రావు, తాన్ని వల్లయ్య, నెయ్యల కృష్ణమ్మ, బింగు పద్మ, గుడ్ల సరస్వతి, దాసరి గణేష్, కొణపల శివ, పొన్నాన పెద్దయ్య, లీగల్ అడ్వైజర్ గా జామి కామేశ్వరరావు, జీవివి గణేష్ నాయుడు, వైద్య సహాయకులుగా తాడేల శ్రీకాంత్, బలగ మురళి, లతో కూడిన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి, భజన సేవా కార్యక్రమాల రూపకల్పనకు కార్యాచరణతో ముందుకు సాగుతామని గొండు స్వామి బాబు తెలియజేశారు. షిరిడి ఆలయ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం ఉందని, ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఆలయ ఆవరణలో చేపట్టే అన్నదాన కార్యక్రమానికి, ప్రసాద వితరణ కార్యక్రమాలకు భక్తులు తమ వంతు తోడ్పాటు అందించాలని, భజన కార్యక్రమాల్లో పాల్గొనాలని కార్యవర్గ సభ్యులు పిలుపునిచ్చారు.

## కరవంజ మోడల్ కళాశాల

## ఇంటర్ ఫలితాలు 95%..




జలుమూరు ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ :మండలంలోని కరవంజి ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల వారు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరము ఫలితాలలో 95% సాధించినట్లు ప్రిన్సిపాల్ గణేష్ పట్నాయక్ తెలిపారు. ద్వితీయ సంవత్సరము ఎంపీసీలో టాప్ వన్ గా 973, బైపీసీలో 959, సీఈసీలలో 783 అవుట్ ఆఫ్ 1000 మార్కులకు మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో కూడా 4 5 9,4 13, 4 74 మార్కులు వచ్చినట్లు తెలిపారు. కేజీబీవీ జలుమూరు జూనియర్ కళాశాల లో ప్రథమ సంవత్సరంలో 65%, ద్వితీయ సంవత్సరంలో 70% ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఏ యశోద తెలిపారు. ద్వితీయ సంవత్సరము ఎంపీసీలో బి ప్రమీల కు 818/1000, ప్రథమ సంవత్సరములో వెలమల మనీషా కు 453/470 మార్కులు వచ్చినట్లు తెలిపారు. మా విద్యార్థులు ప్రథమ సంవత్సరములు 470 నుండి450 వరకు ఒక విద్యార్థికి, అదేవిధంగా 400-450 మధ్యలో ఐదు మంది విద్యార్థులకు మార్కులు వచ్చినట్లు ప్రిన్సిపాల్ ఏ యశోద తెలిపారు.

# చదువుకున్న మహిళలకే చైర్మన్ అవకాశం కల్పించాలి

మెలియాపుట్టి. ఏప్రిల్ 12. మేజర్ న్యూస్....

చదువుకున్న మహిళలకు ఏఎంసీ చైర్మన్ పదవి కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించాలని పార్టీ బలోపేతం కోసం కష్టపడిన వ్యక్తులకి అవకాశం ఇవ్వాలని మెలియా పుట్టి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సవర సుంకయ్య కోరారు. శనివారం ఆయన నందవ గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ .... తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసిన పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకి ఈ నియోజకవర్గము నుండి గిరిజన ప్రజలంతా ఏకమై మంచి నాయకుడని నమ్మి భారీ మెజార్టీతో గెలిపించుకున్నామన్నారు. గిరిజన సమస్యలపై కూడా అసెంబ్లీలో ఎమ్మెల్యే



మాట్లాడుతున్నారని గిరిజన ప్రజలంతా ఎమ్మెల్యే ఎంజీఆర్ మంచి నాయకుడిని గెలిపించు కున్నామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాతపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిజన మహిళలకి అవకాశం వచ్చింది కాబట్టి పార్టీ బలోపేతం కావాలంటే చదువుకున్న మహిళలకి అవకాశం కల్పించాలని, గిరిజన ప్రజల కష్టాలు, కన్నీళ్లు, సమస్యలు, తెలుసుకున్న మహిళలకి అవకాశం కల్పించాలని కోరారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు ఎంతోమంది గిరిజన ప్రజలు ఇబ్బందులు, కేసులు, అవమానాలు, ఎదుర్కున్నారన్నారు. డబ్బున్న నాయకులకి పదవులు ఇస్తే పార్టీ బలోపేతం కాదని కాబట్టి పార్టీ కోసం కష్టపడిన యువకులకి అవకాశం కలిపిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు. పాల్గొన్నారు.

### ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన

## ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్: రాష్ట్రవప్తంగా శనివారం విడుదల్కైన ఇంటర్ మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చారు. స్థానిక కస్తూరిభాగాంధీ కళాశాలకు చెందిన బైపీసీకి చెందిన జే. కోమలత 942/1000 మార్కులు సాధించింది. అలాగే గడ్డవలస దీపికా మొదటి సంవత్సరం బైపిసీలో 425/440లు సాధించి ప్రధమ స్థానంలో నిలిచారు. వీరికి కళాశాల ప్రిన్సిపాల్ కింతలి లక్ష్మిప్రసంతి, ఉపాధ్యాయురాలు అభినందించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం ఎంపీసీకి చెందిన జోగి నరేష్ 458/470లు మార్కులు, పైల వనిత మొదటి సంవత్సరం బైపీసీలో 428/440 మార్కులు, మోడి తులసి ద్వితియ సంవత్సరం బైపీసీలో 961/1000 మార్కులు , సెంకడ్ ఎంపీసీలో వాసవి బాలమ్మ 925/1000 మార్కులు సాధించారు. హెఈసీలో నూక గ్రీష్మ 861/1000 మార్కులు, సీఈసీలో వాసవి లిఖిత 845/1000 మార్కులు సాధించి ప్రధమ స్థానంలో నిలిచారు. వీరికి కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

### పాలిటెక్నిక్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



కశింకోట, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్

స్థానిక రాజీవ్ గాంధీ ఆర్.ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత పాలిసెట్ శిక్షణా తరగతులకు హాజరు అవుతున్న సుమారు 130 మంది విద్యార్థి, విద్యార్థినులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బి.ఉమా శంకర్ శనివారం పంపిణీ చేశారు. పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్షకు సన్నద్ధం అగుటకు వారికి సూచనలు చేసారు. వచ్చే వారం నుంచి కళాశాలలోని అనుభవజ్ఞులు అయిన అధ్యాపకులతో ఇంజనీరింగ్లో గల వివిధ బ్రాంచీల గురించి, వివిధ ఉద్యోగ అవకాశాల గూర్చి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యార్థులు రాబోవు 15 రోజులు కష్టపడి చదవాలని, అప్పుడే మంచి ర్యాంకు సాధించటం ద్వారా మంచి బ్రాంచిలో అడ్మిషన్ వస్తుంది అని, ప్రభుత్వ ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి అర్హత వస్తుందని తెలియచేసారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపల్ కర్రి శివ, విభాగాధిపతులు గణేష్, రమణ కుమార్, ఆఫీసు సూపరింటెండెంట్ కె.శివరామ్ పాల్గొన్నారు.

### శ్రీ పోలమాంబ ఆలయం వద్ద

## మహా గొప్ప అన్నదానం




ఆరిలోవ, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్

జీవీఎంసీ 9వ వార్డు, సంజీయ్ గాంధీ కాలనీలో వెలసిన శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవములు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు భైరవ బోట్ల రమేష్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య అమ్మవారికి మహిళలచే లక్ష కుంకుమార్చనలు, నిర్వహించారు. ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా మాజీ వి.ఎం.ఆర్.డి.ఏ చైర్పర్సన్ అక్క రమాణి విజయనిర్మల పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు ఆమె చేతులు మీదుగా అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు

## సాధించిన అయ్యన్న కాలేజీ విద్యార్థులు




కె.కోటపాడు, ఏప్రిల్12 (మేజర్ న్యూస్) ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఇక్కడి అయ్యన్న జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి టాపర్స్ గా నిలిచారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాల్లో 56మందివిద్యార్థులకు గాను 44మంది ఉత్తీర్ణులయ్యి 23 "ఎ" గ్రేడ్లు, 12 "బి"గ్రేడ్లు, 9 "సి" గ్రేడ్లు పొంది 78% ఉత్తీర్ణత సాధించారు. అలాగే మొదటి సంవత్సరం ఫలితాల్లో 72 మందికి గాను 59మంది ఉత్తీర్ణలై 36 "ఎ"గ్రేడ్లు, 15 "బి"గ్రేడ్లు, 8 "సి"గ్రేడ్లు పొంది 83% ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో శీముసురు లక్ష్మణమ్మ-925 మార్కులు, చీపురుపల్లి ఝాన్సీ-916,అర్.ధరణి-899 మార్కులు సాధించారు. అలాగే ప్రధమ సంవత్సరం ఫలితాల్లో బైపిసి, ఎం.పి. హెచ్.డబ్ల్యూ(ఎఫ్)లో కలిగొట్ల అనూరాధ-453, టి.ప్రవల్లిక-446,ఐ.గీతిక-439, అర్.భావన-438,జి.భాగ్యశ్రీ-428, బైపీసీ ఎం.ఎల్.టి.విభాగం లో లెక్కల వినయ్ -417 మార్కులతో కాలేజ్ టాప్పర్స్ గా నిలిచారు. వీరికి అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టరు ఖాశీం,అధ్యాపకులు,తల్లి దండ్రులు అభినందనలు తెలిపారు.



### పోలమాంబ వార్షిక జాతరను వైభవంగా నిర్వహిస్తాం!..

### ఆలయ ఈఓ గాయత్రి.

విశాఖపట్నం, ఏప్రిల్ 12.

ఈ నెల 15వ తేదీ మంగళవారం పెదవాల్తేరు శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కార్య నిర్వహనాధికారిణి గాయత్రి తెలిపారు. దీనికి సంబంధించి దేవాలయం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ జాతర నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు శర వేగంగా జరుగుతున్నా యన్నారు. ఏప్రిల్ 4వ తేదీ శుక్రవారం నుంచి మే 6వ తేదీ మంగళవారం వరకు ఆలయంలో వార్షిక జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నా మన్నారు. 14వ తేదీ సోమవారం తోలేళ్ళ ఉత్సవం, 15వ తేదీ మంగళవారం అనుపు ఉత్సవం, 22వ తేదీ మంగళవారం మారువారం, 26వ తేదీ శనివారం మహా అన్నదానం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తా మన్నారు. ఆ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తా మన్నారు. వృద్ధులకు, చిన్న పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. భక్తుల కోసం చలువ పందిళ్ళు వేసి క్యూ లైన్లు ఏర్పాటు చేశా మన్నారు. మంచి నీరు, మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లు చేశా మన్నారు. చిన్న పిల్లలకు పాలు, బిస్కట్లు పంపిణీ చేస్తా మన్నారు. వీటికి అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ మీడియా సమావేశంలో పాల్గొన్న తూర్పు నియోజవర్గ టీడీపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి పోతన రెడ్డి మాట్లాడుతూ పెద వాల్తేరు చుట్టుప్రక్కల గల 14 గ్రామాల ఇలవేల్పు అయిన శ్రీ పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవంలో పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ఈ మీడియా సమావేశంలో ఆలయం మాజీ చైర్మన్ మరడ వెంకట శ్రీనివాస రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు చిన్నపిల్లి ఆనందరెడ్డి, టీడీపి నాయకుడు దేముడు బాబు, దేవస్థానం పురోహితులు పి.శ్రీనివాస చక్రవర్తి ఆచార్యులు, శ్రీనివాస శర్మ, అప్పలా చార్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

కశింకోట, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్

మండలంలోని నర్సింబిల్లి గ్రామంలో జీడి పిక్కల ఫ్యాక్టరీ వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నర్సంగపల్లి గ్రామానికి చెందిన కరణం సత్యారావు (54) మృతి చెందాడు. సత్య రావు ఉదయం 5:30 సమయంలో చేలోకి నడిచి వెళుతుండగా అనకాపల్లి నుండి ఎలమంచిలి వైపు వెళ్ళు కారు బలంగా వెనుక నుండి ఢీకొట్టడంతో సత్యారావు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడు సత్యారావుకి భార్య కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కశింకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంటర్మీడియట్లో 69 శాతం ఉత్తీర్ణత





సంతబొమ్మాలి,ఏప్రిల్ 12,మేజర్ న్యూస్ :ఇంటర్మీడియట్ ఫలితాలు శనివారం వెల్లడించడంతో మండలం నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ లో 69.92శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 123 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 86 మంది ఉత్తీర్ణత సాధించారు. కళాశాల చెందిన పరపతి తేజేశ్వరి ,ఎంపీసీ గ్రూపులో 970/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. 2వ స్థానంలో ఎం. గీతచరణ్ 958/1000 మార్కులు సాధించారు. అలాగే ఫస్ట్ ఇయర్ ఇంటర్మీడియట్లో 121 మంది విద్యార్థులు పరీక్ష రాయిగా 105 మంది ఉత్తీర్ణత సాధించి 85.95% సాధించారు. ఇందులో ఫస్ట్ ఎంపీసీ గ్రూపులో ఎన్. కుసుమాంజలి 450/470 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.



## వైసీపీ నుంచి జనసేనలో చేరికలు

పెందుర్తి, మేజర్‌న్యూస్:నియోజకవర్గం పరవాడ మండలం జనసేన పార్టీ కార్యాలయంలో చోడవరం నియోజవర్గం బుచ్చయ్యపేట మండలం పెద్ద మదీనా, చిన్న మదీనా గ్రామానికి సంబంధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇద్దరు సర్పంచుల ను వారితో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది కుటుంబ సభ్యులను చోడవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పి సాధనంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది జనసేన పార్టీ కండువ వేసుకున్న ప్రతి ఒక్క నాయకులకి కార్యకర్తల కి మరియు వీర మహిళలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది.

## ప్రజా దర్బార్ నిర్వహించిన శ్రీ పంచకర్ల రమేష్ బాబు



పెందుర్తి, మేజర్‌న్యూస్:నియోజకవర్గం పెందుర్తి మండలం సుజాతనగర్ క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడురాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు ప్రతి శనివారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పెందుర్తి నియోజకవర్గం పెందుర్తి మండలం, సబ్బవరం మండలం, పెదగంట్యాడ మండలం మరియు జీవీఎంసీ జోన్ 8 మరియు జోన్ 6 పరిధిలో ఉన్న వార్డుల ప్రజల నుండి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలు మరియు ఫిర్యాదులను స్వీకరించడం జరిగినది ఈరోజు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో 75 వినత పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి తొలితిగతిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించడం జరిగినది ప్రజల నుండి స్వీకరించిన వినత పత్రాల్లో ప్రధానంగా భూ ఆక్రమణలు, చెరువులు, గడ్డలకు సంబంధించిన ఫిర్యాదులు , పెన్షన్ మంజూరు కొరకు, త్రాగునీటి సమస్య కొరకు, రోడ్లు, డ్రైన్, కలవర్ట్స్ నిర్మాణాల కొరకు మరియు పార్కుల అభివృద్ధి గ్రామాలు మరియు వార్డులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కొరకు ఎక్కువ శాతం ఫిర్యాదులు అందినవి ఈ యొక్క సమస్యలన్నిటిని సత్వర పరిష్కారం కొరకు కృషి చేయడం జరుగుతుందని మీడియా ముఖంగా తెలియజేయడం జరిగింది.

## ఏ ఎం సి డైరెక్టర్ గా అంబటి రామకృష్ణ

**సేవలను గుర్తించి పదవిని కట్టబెట్టిన అధిష్టానం**

**అభినందించిన కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మధు....**




గరుగుబిల్లి, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్: కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అంబటి రామకృ ష్ణను అధిష్టానం నియ మించింది. మం డలంలోని సంతో ష పురం పంచాయతీ పరిధిలోని పిట్టలమెట్ట గ్రామానికి చెందిన అంబటి రామకృష్ణ తెలు గుదేశం పార్టీకి తన వంతు సేవలందిస్తు న్నారు. అయి తే తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పాటు, పార్టీ కార్యక్రమాల్లో తన వంతు చురుగ్గా పాల్గొనడంతో అధిష్టానం మన్న నలు పొందారు.ఈ నేపథ్యంలో కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి అంబటి రామకృష్ణకు వరించింది. అంబటి రామకృష్ణను కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అధిష్టానం నియ మించడం పట్ల రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,పార్టీ సీనియర్ నాయ కులు సంతోషపురం గ్రామ పంచా యతీ సర్పంచ్ అం బటి తవిటి నాయుడు (రాంబాబు),తదితరులు అభినందనలు తెలియజేశారు.

# శ్రీ వృక్ష విద్యాసంస్థల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం.

మధురవాడ: ఏప్రిల్ 12. మేజర్ న్యూస్.

కళాశాల రోజులలో తమ పూర్తి సమయాన్ని చదువులపై దృష్టి పెట్టి తమ అభివృద్ధికి,నూతన ఆవిష్కరణలకు యువత వినియోగించాలని కేంద్ర పౌర విమాన శాఖా మంత్రివర్యులు కింజారాపు రామ్మోహన నాయుడు అన్నారు. శనివారం కార్ షెడ్ కూడలి, అంతర్జాతీయ క్రికెట్ మైదానం చేరువలో శ్రీ వృక్ష విద్యాసంస్థల నూతన ప్రాంగణం (జూనియర్ ఇంటర్ కళాశాల) ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన నాయుడు,రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశిష్ట అతిథులుగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు,ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, ప్రభుత్వ విప్.. ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బెందాళం అశోక్ బాబు,విశాఖఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు,ఎన్.ఐ.ఎఫ్.ఎస్. విద్యాసంస్థల అధినేత సునీల్ మహంతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ వృక్ష విద్యాసంస్థను ప్రారంభించారు. కళాశాల అధినేత, డైరెక్టర్ బీవీ రమణమూర్తి దంపతులకు అభినందనలు తెలిపారు. కేంద్ర మంత్రి కింజారాపు రామ్మోహన నాయుడు మాట్లాడుతూ..



శ్రీవృక్ష విద్యాసంస్థలు విద్యార్థుల భవిష్యత్తుకు నాంది పలకాలని ఆకాంక్షించారు.విద్యార్థి భవిష్యత్ జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని నిర్ధారించే సమ యంగా కళాశాల రోజులు నిలుస్తాయని అన్నారు. భవిష్యత్ జీవనానికి కళాశాల విద్య పునాదిఅని,తమ లక్ష్య సాధనకు ఇంటర్మీడియట్ నుండి బలమైన పునాదులు వేసుకోవాలని అన్నా రు. నేర్చుకోవాలనే తపన కలిగి ఉండాలని సూచించారు. విజయపజయాలు సర్వసాధార ణమని జిజ్ఞాస,ఆసక్తి కలిగి ఉండడం ప్రధాన మన్నారు.వ్యక్తి జీవితాన్ని మూడు అంశాలు ప్రభావితం చేస్తాయని చెప్పారు. మనిషి మేధస్సుకు కష్టించేతత్వం జోడిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. శ్రీ వృక్ష విద్యాసంస్థల విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు కలగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.విద్యార్థులు తమ మేదస్సును,జ్ఞానాన్ని నూతన ఆవిష్కరణలు జరపడానికి వినియోగించాలని సూచించారు. సమాజం పై బాధ్యతను విద్యార్థులకు తెలియజే యాలని అన్నారు. కార్యక్రమంలో 6వ వార్డు టిడిపి అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,5వ వార్డ్ అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారా యణ,(జపాన్),నమ్మి రమణ,గరే గురు నాథ్,కానూరు అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ప్లాంట్ చిమ్ని కూల్చివేత



సంతబొమ్మాళి ,ఏప్రిల్ 12,మేజర్ న్యూస్ :

మండలంలో కాకరాపల్లి తంపరలో ఈస్ట్ కోస్ట్ ధర్మల్ ప్లాంట్ యాజమాన్యం నిర్మాణం చేపట్టిన 173 మీటర్ల ఎత్తయిన చిమ్ని (పొగ గొట్టం) నీ బాంబులు పెట్టి శనివారం సాయంత్రం కూల్చివేశారు. 2009వ సంవత్సరంలో నిర్మాణం చేపట్టి 2011 వరకు సుమారు 173 మీటర్ల ఎత్తు వరకు చిమ్నీని నిర్మాణం చేపట్టారు. ఆ సంవత్సరం ఫిబ్రవరి 28న ఉద్యమకారులపై పోలీస్ కాల్పులు జరగడం ముగ్గురు చనిపోవడంతో పవర్ ప్లాంట్ నిర్మాణాలకి బ్రేక్ పడింది. 14 సంవత్సరాలు తరువాత లీజుకు తీసుకున్న కంపెనీ చిమ్నీని కూల్చివేసిందని స్థానికులు అంటున్నారు.

## నాగభూషణ రావు కుటుంబాన్ని పరామర్శించిన చిన్న శ్రీను



ఆనందపురం ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ఆనందపురం మండలం వేములవలస గ్రామానికి చెందిన భీమిలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు కుటుంబాన్ని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్సిపి విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పరామర్శించారు ఇటీవల నాగభూషణ ఆత్మహత్య చేసుకోవడంతో మూడవరోజు చిన్న కర్మ రోజున కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారుఈ కార్యక్రమంలోఆనందపురం ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక , మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## జర్నలిజంలో అపూర్వ నిబద్ధతకు గౌరవం

ఎమ్మెస్సార్ ప్రసాద్‌కు "ఉగాది పురస్కారం" ....స్వీకరణ సుప్రీంకోర్టు 48వ మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ



విశాఖపట్నం ఏప్రిల్ 12 మేజర్ న్యూస్

తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది ప్రముఖ జర్నలిస్టులకు ప్రదానం చేసే "ఉగాది పురస్కారాలు" ఈ సంవత్సరం అత్యంత వైభవంగా జరిగాయి. 2024-25 సంవత్సరానికి జర్నలిజం విభాగంలో విడిజిటల్ న్యూస్ బ్యూరో చీఫ్, సీనియర్ జర్నలిస్టు ఎమ్మెస్సార్ ప్రసాద్ ఈ అవార్డు అందుకున్నారు. విజయవాడ తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం లో భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 48వ మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ, ముఖ్య అతిథిగా,ప్రముఖ సినీ నిర్మాత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కంచర్ల అచ్యుతరావు విశిష్ట అతిథిగా హాజరై ఎమ్మెస్సార్ ప్రసాద్ ను ఉగాది పురస్కారం తో సత్కరించారు.ఎమ్మెస్సార్ ప్రసాద్ జర్నలిజం పట్ల చూపిన అసాధారణ నిబద్ధత, పాత్రికేయుడిగా చేసిన సమర్పిత సేవలు, వృత్తి ధర్మాన్ని నిలబెట్టే విధంగా చూపిన దృఢత్వం ఆయనను ఈ అవార్డుకు అర్హుడిగా నిలిపాయి.సామాజిక స్పృహతో కూడిన కథనాలు, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించే విశేష కృషి ఎప్పుడూ ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి. ఈ ప్రత్యేకతలే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనను వరించడానికి కారణమయ్యాయి.ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ఎంపికైన ప్రతిభావంతులందరికీ ఈ ఉత్సవ వేదికపై పురస్కారాలు అందించటం జరిగింది. జర్నలిజంలో నిబద్ధతకు, సమర్పణకు ఇది ఒక గొప్ప గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ మాట్లాడుతూ అతిరథ మహారథుల చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం అదృష్టం గా భావిస్తున్నానన్నారు. నిర్వాహకులు రంగనాయకులకి, ఇతర అతిరథులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ ప్రసాద్ ను పలు జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, జర్నలిస్ట్ లు అభినందించారు.

# విశాఖ బీచ్ రోడ్‌లో జరిగిన హనుమాన్ శోభాయాత్ర

అనకాపల్లి ఎంపీ డాక్టర్ సి.ఎం రమేష్

విశాఖపట్నం బీచ్ రోడ్డులో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన హనుమాన్ శోభా యాత్రలో భక్తులతో కలిసి శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ గారు పాల్గొన్నారు. విశాఖ పార్క్ హెూటల్ నుండి కాళీమాత గుడి వరకు భక్తులతో రామనామ సంకీర్తనలతో దారి పొడుగునా భక్తులతో కలిసి జైశ్రీరామ్, జై భజరంగబలి నినాదాలతో ఉల్లాసంగా బీచ్ రోడ్ లో పర్యటకులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు,విశ్వహిందూ పరిషత్ సభ్యులుతో ఉత్సాహంగా





పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎం రమేష్ గారు మాట్లాడుతూ శోభాయాత్రలో భాగంగా హనుమంతుడి శక్తి, భక్తి, ఆధ్యాత్మికతను ప్రతిబింబించే అనేక కార్యక్రమాలు దారిపొడుగునా కనువిందు చేశాయి అని ఈ పవిత్రమైన రోజున వేలమంది హిందూ భక్తులతో భాగమవ్వడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.నిన్నటి రోజున ఒంటిమిట్ట రాములు వారి కల్యాణోత్సవం లో పాల్గొని నేడు విశాఖపట్నంలో స్వామివారి శోభాయాత్రలో పాల్గొనడం దేవుడిచ్చిన అవకాశం గా గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు.దేశవ్యాప్తంగా ఉన్న హిందూ బంధువులందరికీ శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు లభించాలనీ ప్రతి పట్టణంలో ఘనంగా ఇటువంటి ఆధ్యాత్మిక శోభయాత్రలో నిర్వహించాలని ఆకాంక్షించారు



# స్వయం సంఘాల జీవనోపాదికి రుణ ప్రణాళిక.

## డి ఆర్ డి ఏ పి డి సుధారాణి

పార్వతీపురం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ :

స్వయం ఉపాధి సంఘాల కు జీవనోపాధి రుణ ప్రణాళిక వేసేందుకు పరిశీలన చేస్తున్నామని డి ఆర్ డి ఏ పి డి సుధారాణి అన్నారు. శనివారం పలు గ్రామాలలో, మాడలాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెర్ప్ అదనపు ముఖ్య కార్యనిర్వహణ అధికారి(ఏ సి ఈ ఓ ) రెడ్డి శ్రీరాములునాయుడు పాచిపెంట మండలం అమ్మవలస, సాలూరు మండలం పందిరిమామిడివలన, మక్కువ మండలం చెముడు,సీతానగరం మండలం చిన్నరాయుడుపేట మొదలగు గ్రామాలు సందర్శించి స్వయం సంఘాల జీవనోపాదుల ఋణ ప్రణాళికను పరిశీలించడం జరిగింది. ఈ సర్వేలో భాగంగా సంఘ సభ్యులకు 2025 – 2026 ఆర్థిక సంవత్సరంలో ఏ సభ్యురాలకు దేని నిమిత్తము ఎంత అవసరమో ఏ నెలలో అవసరమో ఎన్యూమరేటర్లు ద్వారా సర్వే చేయించడం జరుగుతుందన్నారు . ఈ సర్వేలో




నాలుగు రోజుల్లో పూర్తి చేయించి సంఘం తీర్మానం, గ్రామ సంఘం తీర్మానం, మండల సమాఖ్య తీర్మానం ద్వారా ఆమోదించి జిల్లా ప్రణాళికను రూపొందించి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో పార్వతీపురం ఏ పి యం సన్నిబాబు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ

### మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల సమక్షంలో చేరడానికి నిర్ణయం



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:

74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో చేరికకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు, శనివారం రాత్రి స్థానిక అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయం లో వంశీ మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ని కలిసి పార్టీ లోచ ేరికపై చర్చించి తదుపరి వారి ఆశీర్వాదం తీసుకుని పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా తిప్పల వంశీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధి సంక్షేమం పట్ల ఆకార్షితుడినై, ఇటు వార్డు అభివృద్ధి ని కూడా దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింద అన్నారు .తనకు గురువర్యులైన కొణతాల రామకృష్ణ సంపూర్ణ సహకారం మెదటి నుండి మా కుటుంబానికి ఉంది అయన నాయకత్వం ఉత్తరాంధ్ర ప్రాంతానికే చాలా అవసరం అని ఈ ప్రాంత నాయకులలో క్యారెక్టర్ ఉన్న వ్యక్తి రామకృష్ణ అని అలాగే ఎందరో నాయకులను తయారు చేసిన వ్యక్తి కొణతాల రామకృష్ణ అని అన్నారు.కచ్చితంగా కొణతాల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ సమక్షంలో అయన ఇచ్చే సమయాన్ని బట్టి త్వరలో చేరుతాను అని అయన స్పష్టం చేసారు.పవన్ కళ్యాణ్ నాయకత్వం ఈ రాష్ట్రానికి అవసరం అని అలాంటి వ్యక్తి ఆధ్వర్యంలో నేను పని చేసే అవకాశం అయన ఇవ్వడం నిజంగా చాలా గొప్ప విషయం అని అన్నారు, ఈ సమావేశం లో అనకాపల్లి జనసేన నియోజకవర్గ ఇంచార్జి బీమరశెట్టి రాంకీ , దూలం గోపి, చదరం నాగేశ్వరావు, బర్నికానా రాము, బిశెట్టి సుధాకర్ తమ్మునాయుడు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు పరిష్కారానికి పల్లెనిద్ర



మెలియాపుట్టి. ఏప్రిల్ 12. మేజర్ న్యూస్...

ప్ర జా న వ ం న్య లు తెలుసుకు నేందుకు పల్లెనిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. శనివారం మెలియాపుట్టి మండలం సుర్జిని గ్రామములో పల్లెనిద్రలో నిద్రలో భాగముగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బస చేశారు. శనివారం రాత్రి గ్రామంలోని అన్ని వీధుల్లో పర్యటిస్తూ పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా త్రాగు నీరు సమస్య ఉందని ప్రజలు తెలియజేశారు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సిబ్బందితో మాట్లాడుతూ పారిశుధ్య మెరుగుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సకాలంలో కాలువల్లో పూడికలు తొలగించాలని చెప్పారు. వ్యాధులు ప్రబలకుండా దోమల మందును పిచికారి చేయాలన్నారు.ఆరోగ్యం బాగుంటేనే అన్ని సౌకర్యాలు ఉన్నట్టు అని ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పక్కదాని పట్టించడంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేక దుర్భరంగా తయారైందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నారన్నారు. కార్యక్రమములో అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని
# వ్యతిరేకిస్తూ సిపిఐ నిరసన




విశాఖపట్నం ఏప్రిల్ 12 మేజర్ న్యూస్

రాజ్యాంగానికి విరుద్ధంగా భారత పార్లమెంట్లో వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని చేయడాన్ని దానిని అమలు చేయడానికి వ్యతిరేకిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో సిపిఐ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వక్ఫ బోర్డ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులను పాత్ర వేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం వక్ఫ బోర్డ్ సవరణ చట్టాన్ని బలవంతంగా పార్లమెంట్లో ఆమోదింప చేసుకుని మెజారిటీ ఉందని మదంతో ఈ బిల్లును పాస్ చేయడం చాలా దుర్మార్గమైన చర్యని దుయ్యబట్టారు ఒకవైపు హిందూ ధార్మిక సంస్థల్లో అన్యమతస్తులు ఉన్నారన్న నెపంతో వారిని తొలగిస్తున్నటువంటి నేపథ్యంలో వక్ఫ్ బోర్డు సవరణ చట్టం సంబంధించి పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలో ప్రతిపక్ష ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు అనేక సవరణలు ప్రతిపాదించిన వాటిని స్టాండింగ్ కమిటీ చైర్మన్ బోర్డులో ముస్లిమేతరులను సభ్యులుగా చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు వక్ఫ బోర్డ్ సంబంధించి అనేకమంది భక్తులు ఆనాటి పాలకులు దేవుడి ధూప దీప నైవేద్యాలకు ఆస్తులను దానం చేస్తే ఆ భూములను ఈరోజు ప్రైవేటు వ్యక్తులకు కార్పొరేట్ సంస్థలకు సరైన పత్రాలు లేవని దొంగ సాకుతో ధారాధత్వం చేయడం దుర్మార్గమని విమర్శించారు ఈ నేపథ్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం బలవంతంగా పార్లమెంట్లో చేసిన వర్ఫ్ బోర్డ్ సవరణ చట్టం బిల్లును వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున సిపిఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ విమల ఎస్ కే రెహమాన్ సీఎం క్షేత్ర పాల్ పి చంద్రశేఖర్ పడాల గోవింద్ పుష్ప ఆదినారాయణ బి రాము ఏఎస్ఎఫ్ నాయకులు యు నాగరాజు ఎస్ హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు